



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States






సంపుటి : 24 | సంచిక : 102 | ది.19-6-2025 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# మంచి ఓపిక, సహనం ఉన్న న్యాయమూర్తి జస్టిస్ డా. వి.ఆర్.కె.కృపాసాగర్

## - రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్





**అమరావతి,జూన్ 18 (వార్తాప్రభ) :** మంచి ఓపిక, సహనం ఉన్న న్యాయమూర్తిగా జస్టిస్ డా.వి.ఆర్.కె.కృపాసాగర్ పేరుతెచ్చుకున్నారని రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ అభినందించారు. కేసుల వాదన విషయంలో ఇరు పార్టీలకు తమ వాదనను స్వేచ్ఛగా వినిపించుకునే అవకాశాన్ని కల్పించి న్యాయమైన, సంతృప్తికరమైన నిర్ణయాన్ని తీసుకోవడంలో వీరికి వీరే సాటన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా సేవలు అందజేస్తున్న జస్టిస్ డా.వి.ఆర్.కె. కృపాసాగర్ పదవీ విరమణ సందర్భంగా బుధవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ వీడ్కోలు కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ న్యాయమూర్తి జస్టిస్ డా.వి.ఆర్.కె.కృపాసాగర్ సేవలను కొనియాడారు. 1994 లో మునిసిఫ్ మెజిస్ట్రేట్ గా న్యాయ వ్యవస్థలో ప్రస్తానాన్ని ప్రారంభించి న్యాయ సేవలు అందించడంలో మంచి ప్రతిభ కనబరుస్తూ స్వయం కృషితో అంచలంచలుగా ఎదుగుతూ 2022 ఆగస్టు 4 న హైకోర్టు జడ్జి గా నియమించబడ్డారని అభినందించారు. వీరు వ్రాసిన పలు ఆర్టికల్స్ పలు లా జర్నల్స్ లో ప్రచురితమై యువ న్యాయవాదులకు మార్గదర్శకంగా నిలిచాయన్నారు. ఏ.పి. జ్యూడిషియల్ అకాడమీ బోర్డు గవర్నరుగానే కాకుండా పలు కమిటిల్లో వీరు సభ్యులుగా ఉంటూ న్యాయ వ్యవస్థకు ఉత్తమమైన సేవలు అందజేయడం వీరి ప్రతిభకు నిదర్శనమన్నారు. పరిపాలనా పరంగానే కాకుండా న్యాయవ్యవస్థ పరంగా ప్రముఖ సేవలు వీరు అందజేశారన్నారు. హైకోర్టు జడ్జిగా మూడేళ్ల పాటు సేవలు అందజేసిన వీరు విభిన్న అంశాలను పర్యవేక్షిస్తూ అంకిత భావంతో విధులనల నిర్వహిస్తూ పలు కేసులను కూడా పెద్ద ఎత్తున పరిష్కరించి న్యాయపరమైన అంశాల, చట్టాలపై వీరికి ఉన్న సమగ్ర అవగాహనను, పట్టును నిరూపించుకున్నారని ప్రశంసించారు. పదవీ విరమణ చేస్తున్న న్యాయమూర్తి డా.వి.ఆర్.కె. కృపాసాగర్ మాట్లాడుతూ న్యాయ అంశాలపై మంచి పట్టుతో అంకిత భావంతో విధులు నిర్వహించే తోటి న్యాయమూర్తులు తనకు మంచి ప్రేరణగా నిలిచారని, వారి స్ఫూర్తి, ప్రేరణతోనే న్యాయ మూర్తిగా తన విధులను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. సామాజిక విలువలు, ఆశయాలు, న్యాయ పరమైన అంశాలను పరిరక్షించే భాద్యత న్యాయమూర్తిపై ఉందని, ఆ కోణంలోనే ఇరు పక్షాల వాదనలను వింటూ న్యాయమైన, సంతృప్తి కరమైన తీర్పును వెలువరించాల్సి ఉంటుదని ఆయన అన్నారు. అందరి సహకారంతో నిజాయితీ, క్రమశిక్షణ మరియు బలమైన కర్తవ్య భావనతో న్యాయ వ్యస్థకు గణనీయమైన సేవలు అందజేయడం జరుగుచున్నదన్నారు. న్యాయ మూర్తి పదవి గౌరవాన్ని, ప్రతిష్టను ఇనుమడించే విధంగా విభిన్న మైన కేసులను పరిష్కరించి వాజ్యదారులకు సంతృప్తికరమైన సేవలను అందజేయడం జరిగిందన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదములు తెలిపారు. హైకోర్టు జడ్జిగా తన విధులను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయ వ్యవస్థ అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అడిషనల్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనంజయ, అడ్వొకేట్ జనరల్ దమ్మలపాటి శ్రీనివాస్ మరియు హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం మాట్లాడుతూ జస్టిస్ డా.వి.ఆర్.కె. కృపాసాగర్ న్యాయ వ్యవస్థకు ఉత్తమమైన సేవలు అందించారని కొనియాడారు. అత్యంత నిరాడంబరంగా జరిగిన ఈవీడ్కోలు కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయ మూర్తులు, అదనపు అడ్వకేట్ జనరల్ ఇ.సాంబశివ ప్రతాప్, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పొన్నారావు , పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్ధసారధి, పలువురు ఇతర రిజిస్ట్రార్లు,సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు, హైకోర్టు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎ.వేణుగోపాలరావు మరియు హైకోర్టు ఉద్యోగులు, ఎపి లీగల్ సర్వీసెస్ అధారిటీ, ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్లలో అవగాహన కల్పించండి.. వేధింపులు వద్దు

- వ్యవస్థలో లొసుగులు వాడుకుని రెవెన్యూకు గండి కొడితే కఠిన చర్యలు
- రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల సేవలు యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలి
- ఆదాయార్జనకు కొత్త మార్గాలు అన్వేషించండి
- ఆదాయార్జన శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**అమరావతి,జూన్ 18 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో వ్యాపారం చేసి పన్నులు ఎగవేద్దామని అనుకుంటే ఇక కుదరదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పన్నుల ఎగవేతకు దారులు మూసేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవస్థలో లొసుగులను వాడుకుని ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించేందుకు ప్రయత్నిస్తే కఠినంగా వ్యవహరిస్తామని తేల్చి చెప్పారు. సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు రెవెన్యూ లక్ష్యాలకు సంబంధించి ముఖ్యమైన సూచనలు చేశారు. అదే సమయంలో పన్ను వసూళ్లలో వ్యాపారులు, పన్ను చెల్లింపుదారులను ఇబ్బందులకు గురి చేయొద్దని స్పష్టం చేశారు. పన్ను వసూళ్లకు సంబంధించి వారిలో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పన్ను చెల్లింపులకు సంబంధించి 2017 నుంచి ఉన్న సమాచారాన్ని విశ్లేషించాలని సీఎం సూచించారు. ఎగవేత దారులకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాల గురించి కూడా పునరాలోచన చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ప్రభుత్వ శాఖలు చేసే పన్ను వసూళ్లకు సంబంధించి ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ కూడా చేస్తామని సీఎం చెప్పారు. ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం కావటమే కూటమి ప్రభుత్వానికి మ-ుఖ్యమన్నారు. మరోవైపు 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.1.24 లక్షల కోట్ల మేర ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఆదాయాన్ని పెంచుకోగలిగితే అభివృద్ధి, సంక్షేమాన్ని మరింత చేయగలుగుతామని సీఎం చంద్రబాబు చెప్పారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ, సహా వాణిజ్య పన్నుల వసూళ్లకు సంబంధించి ఆయా జిల్లాల జాయింట్ కమిషనర్లతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడారు. పన్ను వసూళ్లలో మెరుగైన ఫలితాలు సాధించటంపై చిత్తూరు, కర్నూలు, కాకినాడ, అనంతపురం, నెల్లూరు జిల్లాలకు చెందిన వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్లను సీఎం అభినందించారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను సరిచేస్తేనే సమస్యలు తొలగుతాయని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ప్రక్రియ జరగకపోతే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి శాశ్వతంగా ఇబ్బందుల్లో పడుతుందని చెప్పారు. విశాఖ, విజయవాడ లాంటి నగరాల నుంచి రాష్ట్ర ఆదాయానికి తోడ్పడేలా రెవెన్యూ ఆర్జన పెరిగేలా చూడాలని చంద్రబాబు సూచించారు.

**పెరిగిన రెవెన్యూ కలెక్షన్లు..** గతేడాదితో పోలిస్తే రెవెన్యూ వసూళ్లు పెరిగాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలో 2025 ఏప్రిల్ నెలలో రూ. 906.12 కోట్లు, మే నెలలో రూ.916 కోట్ల మేర వసూళ్లు అయ్యాయని అధికారులు వివరించారు. గతేడాది ఇదే సమయానికి ఏప్రిల్ నెలలో రూ. 663.29 కోట్లు, మే నెలలో రూ.583 కోట్ల మేర ఉన్నట్టు అధికారులు సీఎంకు తెలిపారు. రాష్ట్రంలో జీఎస్టీ ఆదాయం క్రమంగా పెరుగుతున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జీఎస్టీ, వాణిజ్య పన్నుల రాబడి 5.71 శాతం మేర పెరిగాయని స్పష్టం చేశారు. జీఎస్టీ, వాణిజ్య పన్నులకు సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరానికి రూ. 43,020 కోట్ల మేరకు వసూళ్లు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. నూతన మద్యం విధానం ద్వారా

- 7లో

# పంట ఉత్పత్తుల్ని వాణిజ్య కోణంలోనే చూడాలి

- రైతులకు ఇబ్బంది కలగకుండా పంట ఉత్పత్తుల కొనుగోలు జరగాలి
- పంట వివరాలు, పర్యవేక్షణకు సాంకేతికత వినియోగించండి
- ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాలి
- ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలు అమలు చేయండి
- మామిడి, పొగాకు, కోకో పంటల మద్ధతు ధరలపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు



**అమరావతి,జూన్ 18 (వార్తాప్రభ) :** పొగాకు, మామిడి తదితర పంట ఉత్పత్తులకు సంబంధించి నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పంట ఉత్పత్తులను వాణిజ్య కోణం లోనే చూడాలని, వీలైనంత మెరుగైన ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో మామిడి, పొగాకు, కోకో పంటల మద్ధతు ధరతో పాటు వివిధ అంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ ఏడాది హెచ్డీ బర్లీ పొగాకు 80 మిలియన్ కేజీల మేర ఉత్పత్తి వచ్చిందని సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటి వరకూ 27 మిలియన్ కేజీల మేర విక్రయాలు జరిగినట్టు అధికారులు తెలిపారు. మిగిలిన 53 మిలియన్ కేజీల హెచ్డీ బర్లి పొగాకును త్వరగా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందులో 33 మిలియన్ కేజీల పొగాకును 24 కంపెనీల ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్టు అధికారులు వివరించారు. మరో 20 మిలియన్ కేజీల మేర పొగాకును ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలుకు ఏర్పాట్లు చేసినట్టు సీఎంకు అధికారులు తెలిపారు. బాపట్ల -3, గుంటూరు2, పలనాడు -1, ప్రకాశం - 1 కొనుగోలు కేంద్రాలు ద్వారా పొగాకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని.. వీటి ద్వారా రేపటి నుంచే కొనుగోళ్లు ముమ్మరం చేస్తామని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. కొనుగోళ్ల కేంద్రాల వివరాలను, సంబంధిత సమాచారాన్ని ప్రతీ పొగాకు రైతుకు అందివ్వాలని సీఎం ఆదేశించారు.

**ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలు అమలు చేయండి..** పామ్ ఆయిల్ పై సుంకం తగ్గింపు, మ్యాంగో పల్ప్ పై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించే అంశంపై ఇప్పటికే కేంద్రంతో మాట్లాడానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీనిపై అధికారులు సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మామిడి పంటకు సంబంధించి పంట ప్రణాళికపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సీఎం అధికారులకు సూచించారు. పండించిన పంటకు సరైన ధర దక్కాలంటే..

- 7లో

# యోగాంధ్రతో పలు ప్రపంచ రికార్డులు సాధించి

## ఎ.పి.ని దేశంలో మొదటి స్థానంలో నిలపాలి : సిఎస్. కే విజయానంద్



**అమరావతి,జూన్ 18 (వార్తాప్రభ) :** ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖ పట్నం కేంద్రంగా,రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ నున్న యోగాంధ్ర కార్యక్రమం ద్వారా పలు ప్రపంచ రికార్డులు సాధించడం తోపాటు ఎపిని దేశంలో మొదటి స్థానంలో నిలిపేందుకు అన్ని ప్రయత్నాలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు. యోగాంధ్ర కార్యక్రమంపై బుధవారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన సంబంధిత శాఖల కార్యదర్శులు,జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకార్యక్రమం నిర్వహణకు సంబంధించి ఇప్పటికే దాదాపు ఏర్పాట్లన్నీ పూర్తి కావచ్చాయని రానున్న మూడు రోజులు నిరంతరం కృషి చేసి ఈకార్యక్రమాన్ని పూర్తిగా విజయంతం చేసేలా అన్ని శాఖల అధికారులు పని చేయాలని సూచించారు.ముఖ్యంగా అధిక సంఖ్యలో యోగా కార్యక్రమంలో పాల్గోవడం,ఎక్కువ వేదికల్లో యోగాను నిర్వహించడంలోను,సర్టిఫికెట్ల జారీ వంటి పలు అంశాల్లో వీలైనన్నిఎక్కువ ప్రపంచ రికార్డులు సాధించి యోగాలో దేశంలో ఆంధ్రప్రదేశ్ ను మొదటి స్థానంలో నిలపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిఎస్ విజయానంద్ పునరుద్ఘాటించారు. ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖ పట్నంలో జరిగే ప్రధాన ఈవెంట్ తో అనుసంధానిస్తూ యోగా ప్రోటోకాల్ పాటిస్తూ ప్రతి జిల్లా కేంద్రంలో కనీసం 5000 మందితో ఒక ప్రధాన యోగా ఈవెంట్ ను నిర్వహించడంతో పాటు గ్రామ స్థాయి వరకూ వివిధ వేదికల్లో యోగాను నిర్వహించేలా చూడాలని జిల్లా కలక్టర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు.రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 50 వేలకు పైగా వేదికల్లో ఈయోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటుండగా ఇప్పటికే లక్షా 28 వేల వేదికలు రిజిష్టర్ అయినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో 2 కోట్ల మందికి పైగా పౌరులు పాల్గొనేలా ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని ఆదిశగా తగిన ఏర్పాట్లు అన్ని పూర్తి కావచ్చాయని చెప్పారు.

# యోగా విజేతల స్ఫూర్తి.. యోగాంధ్ర దీప్తి

## ఘనంగా రాష్ట్రస్థాయి యోగా పోటీల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం

- 15 కేటగిరీల పోటీల్లోని 193 మంది విజేతలకు సత్కారం
- మాసోత్సవాల ఐక్యతా రాగంతో ప్రజలందరి హృదయాల్లో యోగా ముద్ర
- యోగా జీవన విధానంలో అంతర్భాగం కావాలనేదే యోగాంధ్ర లక్ష్యం
- గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి కృషితో యోగాకు విశేష ప్రాచుర్యం
- రాష్ట్ర పర్యాటక ప్రాంతాల ఔన్నత్యమూ సరిహద్దులు దాటింది
- వైద్య పర్యాటకాన్నీ పెద్దఎత్తున ప్రోత్సహించనున్న ప్రభుత్వం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- థీమాటిక్ ఫ్లోటింగ్ యోగాలో ప్రపంచ రికార్డు సాధించిన ఎన్టీఆర్ జిల్లాకు ప్రత్యేక అభినందనలు తెలియజేసిన మంత్రి




**విజయవాడ,జూన్ 18 (వార్తాప్రభ) :** భారతదేశానికి మాత్రమే సొంతమైన అద్భుతమైన, సాంస్కృతిక వారసత్వ సంపదను ప్రతిఒక్కరికీ చేరువచేసి ప్రజల జీవన విధానంలో యోగాను అంతర్భాగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు, ప్రోత్సహించేందుకు యోగాంధ్ర మాసోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తోందని, యోగా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారి స్ఫూర్తి, యోగా విశిష్టతను ముమ్మందుకు తీసుకెళ్లే దిక్సూచి అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. బుధవారం నగరంలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ రాష్ట్రస్థాయి యోగా పోటీల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి డాన్‌బాస్కో స్కూల్‌లో ఈ నెల 16, 17, 18వ తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 15 కేటగిరీల్లో 42 అంశాల్లో 526 మంది పాల్గొనగా 193 మంది విజేతలుగా నిలిచారు. ఆసనాల ప్రదర్శన, సూర్య నమస్కారాల ఛాలెంజ్, కళాత్మక యోగా, యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, యోగా క్విజ్, యోగా ఎస్సే, యోగా షార్ట్ ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీ ఇలా వివిధ అంశాల్లో జరిగిన పోటీల్లో రాష్ట్రం నలుమూల నుంచి పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, పర్యాటకం, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్.. ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ ఎ.సిరి, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులతో కలిసి బహుమతులు అందజేసి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లా, చివరిగా రాష్ట్ర స్థాయిలో పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నానని.. రాష్ట్రస్థాయి పోటీల్లో 38 మంది అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల నుంచే ఉన్నారని.. అత్యంత పారదర్శకంగా పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. గౌరవ ప్రధాని కృషితో నేడు యోగా ప్రపంచంలో దాదాపు 175 దేశాలకు చేరువైందని, కెనడాలో జీ7 శిఖరాగ్ర సదస్సులో తీరికలేకున్నా గౌరవ ప్రధానమంత్రి అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొనలాంటూ పిలుపునిచ్చారంటే ఆయన తపన అర్థమవుతోందన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి మరో అడుగు ముందుకేసి నభూతో నభవిష్యతి తీరుగా యోగాంధ్ర మాసోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించి, యోగాకు విశేష ప్రాచుర్యం కల్పిస్తున్నారన్నారు. రెండు కోట్ల మంది రిజిస్ట్రేషన్లను లక్ష్యంగా చేసుకుంటే ఏకంగా అది రెండు కోట్ల 30 లక్షలకు చేరిందని వివరించారు. యోగాంధ్రలో భాగంగా 103 పర్యాటక ప్రాంతాల్లోనూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి, ఆయా ప్రదేశాల ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పామని, వైద్య పర్యాటకాన్ని కూడా పెద్దఎత్తున ప్రోత్సహించనున్నట్లు వెల్లడించారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్‌ను నెం.1గా నిలిపేందుకు యోగా అద్భుతమైన మార్గం వేస్తుందనడంలో సందేహం లేదని మంత్రి పేర్కొన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహిస్తూ ఎన్టీఆర్ కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నేతృత్వంలోని జిల్లా అధికార యంత్రాంగం థీమాటిక్ ఫ్లోటింగ్ యోగా ప్రపంచ రికార్డు సాధించినందుకు గర్వంగా ఉందని, ఇందులో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.


**జిల్లా నీటి యాజమాన్య సంస్థ – కృష్ణా జిల్లా మచిలీపట్నం**

**జాయింట్ కలెక్టర్ / చైర్మన్ డి.పి.సి. MGNREGS వారి ఉత్తర్వులు**

ఆర్.సి.నెం.80/హార్టీ కల్చర్/MGNREGS/2025, తేది.17.06.2025.

**టెండరు ప్రకటన**

పని వివరములు:- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణా ఉపాధి హామీ పథకము ద్వారా కృష్ణా జిల్లా నీటి యాజమాన్య సంస్థకు Indent – ప్రకారము – వివిధ రకములైన మొక్కలు సరఫరా చేయుట - గురించి.

విషయము :- ప్రభుత్వ నిబంధనలకు లోబడి అవసరమగు మొక్కలు సరఫరా చేయుటకు – టెండర్స్ – కోరుట.

1. టెండర్స్ స్వీకరణ ప్రారంభ తేది. : ది.19.06.2025 ఉదయం 10.00గం,,లకు
2. టెండర్స్ అందజేయు కార్యాలయము : జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయము కృష్ణా జిల్లా
3. స్వీకరణ ఆఖరు తేది. : ది.24.06.2025 సాయంత్రం 4.00గం,,లకు వరకు
4. టెండర్స్ తెరుచు తేది. : ది.24.06.2025 సాయంత్రం 5.00గం,,లకు

సం// జాయింట్ కలెక్టర్ /చైర్మన్ DPC కృష్ణా జిల్లా.

సంప్రదించవలసిన ఫోన్ నెం.9100973941

## హై స్కూల్ అభివృద్ధి త్వరగా జరిగేలే చేయండి

● రాష్ట్ర ఎస్ సి కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ కి వినతిపత్రం



**గానుగపాడు (తిరువూరు రూరల్),జూన్ 18 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గానుగ పాడు హై స్కూల్ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర ఎస్ సి కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కె. బాబా సాహెబ్ బుధవారం గానుగ పాడులో కలిసి విజ్ఞప్తి చేశారు.సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి. సాయిరాం, ఎస్. వి. బి. రాజేంద్ర ప్రసాద్, వి. భూపతి రావు, బి. రాము మరియు పాఠశాల పూర్వ ఆంగ్ల ఉపాధ్యాయుడు యం. రాం ప్రదీప్ పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే కొలికపూడి




**తిరువూరు,జూన్ 18 (వార్తాప్రభ) :** మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి తల్లికి వందనం పథకం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి పథకం మున్సిపల్ కార్మికులకు వర్తింపచేయాలని నినాదాలు చేశారు మున్సిపల్ కార్మికుల ధర్నాకు సంఘీభావం తెలిపిన స్థానిక శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావు ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో తల్లికి వందనము పథకం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు విప్లవకమైన మార్పు తెచ్చిన రాష్ట్ర విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి తిరువూరు ప్రజల తరఫున అభినందన తెలియజేశారు అట్లాగే రాష్ట్రంలో మున్సిపాలిటీలో పనిచేస్తున్న చిన్న ఉద్యోగులైన మున్సిపల్ కార్మికులందరికీ రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి పథకం అందించేలా చర్య తీసుకోవాలని ముఖ్యంగా తల్లికి వందనం పథకం మున్సిపల్ కార్మికుల పిల్లలకు ఇచ్చేలాగా రాష్ట్ర మ-ఖ్యమంత్రివర్యులు మరియు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పునరాలోచిన చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు

## రాష్ట్ర అథ్లెటిక్ మీట్ లో బంగారు పతకం సాధించిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి



**కాకినాడ,జూన్ 18 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో బీఎస్సీ డేటా సైన్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పి.లక్ష్మి వేద సంహిత సీనియర్ అథ్లెటిక్ స్టేట్ మీట్ షార్ట్ పుట్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించినట్లు ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలల డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ .నాయుడు తెలిపారు. ఈనెల 14,15 తేదీలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరులో సీనియర్ అథ్లెటిక్ స్టేట్ మీట్ జరిగింది. ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో షార్ట్ పుట్ 11.27 మీటర్లు విసిరి పి. లక్ష్మి వేద సంహిత ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ నాయుడు అభినందించి మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పెంచుతాయని,ఆదిత్య డిగ్రీ కళాశాలలలో క్రీడాకారులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. వేద సంహిత మాట్లాడుతూ జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించడమే తన లక్ష్యమని,తనను ప్రోత్సహించిన వారికి ధన్యవాదాలు తెలిపింది. బంగారు పతకం సాధించిన వేద సంహితను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జి ఎన్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టి. తేజేశ్వరరావు,ఇంగ్లీష్ అధ్యాపకులు ఎల్. వి.సాయి వరప్రసాద్ మరియు తదితర అధ్యాపకులు అభినందించారు.

## జనావళి వృద్ధాశ్రమంలో స్వామి వివేకానంద క్లబ్ సేవా కార్యక్రమాలు



**కాకినాడ రూరల్,జూన్ 18 (వార్తాప్రభ) :** స్వామి వివేకానంద సిటీ క్లబ్ ఆధ్వర్యంలో వృద్దులకు పండ్లు,అన్న వితరణ చేశారు.బుధవారం కాకినాడ రూరల్ నడకుదురు జనావళి వృద్ధుల ఆశ్రమం నందు గీసాల నాగార్జున మాతృమూర్తి గీసాల వరలక్ష్మి వర్ధంతి సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దక్షిణాది రాష్ట్రాల కోశాధికారి అల్లె.వనుం శ్రీనివాసరావు, సత్యవేణి,జానకి దేవి, గీసాల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## టూరిజం అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి కలెక్టరు ఆర్.మహేష్




**అమలాపురం,జూన్ 18 (వార్తాప్రభ) :** కోనసీమ జిల్లాలో ప్రసాద్ స్కీం కింద సర్క్యూట్ టెంపుల్ టూరిజం ప్రతిపాదించాలని అదేవిధంగా బీచ్ టూరిజం,హెరిటేజ్ హోం స్టే, బోటింగ్ టూరిజం అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టరు ఆర్.మహేష్ కుమార్ అధికారులకు సూచించారు.జిల్లా పర్యాటక కమిటీ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసాద్ స్కీం కింద జిల్లాలోని ఐదు ప్రముఖ దేవాల యాల సర్క్యూట్ టూరిజం మాస్టర్ ప్లాన్ డిపిఆర్లు ఆగస్టు నాటికి సిద్ధం చేయాలని ఆదేశిం చారు. రాబోయే 20 సంవత్సరాల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రచించాల న్నారు. భద్రతాపరంగా కూడా పటిష్టమైన ప్రణాళికలను రచిం చాలన్నారు.ఆర్కిటెక్చర్ కిరణ్ టూరిజం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రదర్శించగా జిల్లా కలెక్టరు తిలకించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంస్కృతి హెరిటేజ్ నివాస కొరకు గుర్తించిన పాత భవనాల స్థితిగ తులపై ఆరా తీశారు. ఇప్పటికే పంచారామాలు పేరిట భక్తులు కార్తీక మాసంలో ద్రాక్షారామం విచ్చేస్తున్నారని వీటన్నిటిని పరిగణనలో తీసు కొని సర్క్యూట్ టూరిజం ను ప్రోత్సహించాలన్నారు. పాత నిర్మాణాలు చెక్కు చెదర కుండా మైనర్ రిపేర్లు మాత్రమే చేస్తూ హెరిటేజ్ హోం స్టేల ద్వారా పాత రోజుల అనుభూతిని ఫీలింగ్ ను యాత్రికులలో పెంపొందిం చాలన్నారు. వాడపల్లి ద్రాక్షారామం అయినవిల్లి అంతర్వేది,అప్పన పల్లి దేవాలయాలు, పాసర్ల పూడి, ఆదుర్రు ప్రాంతాల టూరిజం అభివృద్ధికి ప్రణాళికలను రూపొందించాలన్నారు. కేసనపల్లి దిండి గ్రామంలో హెరిటేజ్ హోం స్టే గృహాల ను ప్రస్తుతానికి గుర్తించి నట్లు ఆయన తెలిపారు ఎస్.యానం ప్రాంతంలో బోటింగ్ టూరిజం తీసుకుని వచ్చేందుకు ప్రయ త్నించాలన్నారు.రివర్ ట్రేడ్ బోటింగ్ హోటల్, రివర్ వాకింగ్ డెస్కు ఫ్లూటింగ్ డెస్కు ఎమ్యూజింగ్ పార్కు,బోటింగ్ టూరిజం వంటి అంశాలను మినిట్స్ లో చేరుస్తూ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలన్నారు రివర్ ఫ్రంట్ రిసార్ట్స్ స్టార్ హోటల్స్ కొరకు భూములు సేకరించి పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో చర్యలు గైకొనడం జరుగుతుందన్నారు.ఈ ప్రతిపాదనలను రాష్ట్రస్థాయి అధికారులకు నివేదించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ పవన్ కుమార్ సంపత్,దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ సత్యనారాయణ వివిధ దేవాలయాల కార్యనిర్వ హక అధికారులు పాల్గొన్నారు.

## డిపాజిటర్ ఎడ్యుకేషన్ పై మహిళల కు అవగాహన






**మైలవరం,జూన్ 18 (వార్తాప్రభ) :** ఆర్బీఐ వారి సహకారంతో ఆర్టిడ్స్ (సమీకృత గ్రామీణ గిరిజనాభివృద్ధి సేవా సంస్థ, కట్టెవరం-తెనాలి) మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో మైలవరం మహిళా సాధికార (వెలుగు) కార్యాలయంలో బుధవారం మహిళలకు డిపాజిటర్ ఎడ్యుకేషన్ అవగాహన, వర్క్‌షాప్ నిర్వహించారు.ఆర్టిడ్స్ కార్యదర్శి యర్రు సాంబశివరావు అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో రిసోర్స్ పర్సన్ డా. కలహస్తి (ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం) ఆర్బీఐ నియమాలు, ప్రభుత్వ పథకాలు, లోన్లు, సబ్సిడీ లోన్లు, బ్యాంక్ ఖాతాల నిర్వహణ తదితర అంశాలపై మహిళలకు సమగ్ర అవగాహన కల్పించారు. మహిళలతో ప్రత్యక్ష ఇంటరాక్షన్ నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేశారు. డిపాజిటర్లకు వారి హక్కులు, రక్షణ చర్యలు గురించి గ్రామీణ స్థాయిలో అవగాహన కల్పించడ మే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశం అని ఆయన పేర్కొన్నారు.మరో రిసోర్స్ పర్సన్ ఆర్.ఎస్. శంకర్ రావు (మాజీ బ్యాంక్ మేనేజర్) పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డిపాజిటర్ల హక్కులు, బ్యాంకింగ్ మోసాలు, డిజిటల్ దుర్వినియోగాలు, కె.వై.సి. మాడ్యూల్, పొదుపు ప్రాముఖ్యత, డార్మెంట్ ఖాతాల ప్రమాదాలు, మహిళల స్వయం సహాయక సంఘాలు, మైక్రోఫైనాన్స్, భీమా పథకాలు, అటల్ పెన్షన్ యోజన, క్రెడిట్ స్కోర్, రైతులకు పంట రుణాలు, పీఎం కిసాన్, పంటల బీమా వంటి అంశాలను వివరించారు. మహిళలు బ్యాంకింగ్ వ్యవస్థ పట్ల అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరం అని, డిజిటల్ మోసాల నుంచి రక్షించుకోవడానికి అప్రమత్తత అవసరం అని, ప్రభుత్వ పథకాలు, ఖాతాల నిర్వహణ, పొదుపు అలవాట్లు ప్రతిఒక్కరికీ తెలిసి ఉండాలని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో AIRTDS రాష్ట్ర సమన్వయకర్త షేక్ హుస్సేన్, ఏ పి యం ఎన్.శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన క్రతువులో భాగస్వామ్యం మహాద్భుతం..

● మరింతమంది దాతలకు స్ఫూర్తిదాయకం... ● టీటీడీ నిత్యాన్నదానానికి కూరగాయల అందజేత...




**విజయవాడ,జూన్ 18 (వార్తాప్రభ) :** లక్షలాది మంది భక్తులకు ప్రతిరోజు అన్న ప్రసాదం అందజేస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న మహత్తరమైన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులను కూడా భాగస్వామ్యం చేయటం ఒక అద్భుతమైన ఆలోచన అని ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ సుంకర అక్కయ్య నాయుడు అన్నారు. పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కళాశాలలో తనతో పాటు విద్యనభ్యసించిన మిత్రుల సహకారంతో అశోక్ నగర్ లోని వెల్లంకి రామ మోహనరావు వీధి నుంచి తిరుమల తిరుపతి దేవస్థానానికి బయలుదేరిన పది టన్నుల కూరగాయల వాహనానికి బుధవారం ఆయన జెండా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల స్థాయి నుంచి తమ మిత్రబృందం సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారమన్నారు. అదే ఒరవడిలో దైవానికి సేవ చేసుకునే మహద్భాగ్యం తమకు కలిగిందన్నారు. అన్నదాన కార్యక్రమంలో భాగస్వామ్యం కావటం లోకకళ్యాణార్థం యజ్ఞ యాగాలు చేసినంత ఫలితాన్ని ఇస్తుందని పురాణేతి హాసాల్లో సైతం పేర్కొనబడిందని తెలిపారు. సమాజంలో ఎంతోమంది తమ తమ ఆకాంక్షల మేరకు సమాజ సేవకు వారి పరిధి మేరకు అందిస్తున్న సేవల్లో అన్నదానానిదే అత్యున్నత స్థానమన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం అందిస్తున్న సేవలలో భాగస్వామ్యం కావడం లభించే అవకాశం అందరికీ ఉండదన్నారు. మనం చేసే మంచి కర్మలే తిరిగి మనకు మంచి ఫలితాలు ఇస్తాయన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా స్ఫూర్తి పొంది మరింత ముందు దాతలు ధార్మిక కార్యక్రమాలకు ముందుకు రావాలని కోరారు. తనకు ఉన్నదానిలో ఒకరికి ఇవ్వడం అనే సంకల్పం మనలో ఒక గొప్ప చైతన్యాన్ని నింపుతుందన్నారు. మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల క్రితం దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆలోచనల మేరకు తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా స్వామి వారికి సేవ చేసుకునే అదృష్టం మా మిత్ర బృందానికి కలిగిందన్నారు. కార్యక్రమ నిర్వాహకులు మరడ నాగేంద్ర మాట్లాడుతూ ఈ మహత్తర కార్యక్రమాన్ని కీర్తిశేషులు మండవ కుటుంబరావు 2006లో ప్రారంభించారని గుర్తు చేశారు. రాష్ట్రంతో పాటు విదేశాలలోని స్వామివారి భక్తులు గత 18 సంవత్సరాలుగా తిరుమల తిరుపతి దేవస్థానానికి కూరగాయలను వితరణగా అందిస్తున్నారన్నారు. దేవదేవుడుని దర్శించుకునే ప్రతి భక్తునికి దాతలు వితరణ చేస్తున్న కూరగాయలతోనే అన్నదానం నిర్వహిస్తోందన్నారు. లక్షలాది మందికి ప్రతిరోజు ఆహారాన్ని అందించడం ఎంతో కష్టమైన సేవ అని పేర్కొన్నారు. జీవితంలో స్థిరపడిన ప్రతి ఒక్కరి విజయం వెనుక భగవంతుని కృప ఉంటుందన్నారు. మనం చేసే ప్రతి సత్కార్యము మనం నమ్మిన దైవశక్తి పిలుపు మేరకే నిర్వహించగలుగుతున్నామన్నారు. భగవంతుని అనుగ్రహంతో, దాతల సహకారంతో రానున్న రోజుల్లో మరిన్ని ధార్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అక్కయ్య నాయుడు మిత్ర బృందం, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## నిడమర్రు టిడిపి అధ్యక్షుడిగా వేముల హరిబాబు..





**కృత్తివెన్ను,జూన్ 18 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం నిడమర్రు గ్రామ టిడిపి అధ్యక్షుడిగా వేముల హరిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు స్థానిక టిడిపి సీనియర్ నాయకులు, కృత్తివెన్ను డిసి వైస్ చైర్మన్ బొర్రా ఏడుకొండలు పాత్రికేయ మిత్రులకు తెలియజేశారు. నిడమర్రు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షునిగా వేముల హరి బాబు ఉపాధ్యక్షుడిగా దాసరి అబ్రహం ప్రధాన కార్యదర్శిగా జల్లా ఏడుకొండలు కార్యనిర్వహక కార్యదర్శులుగా చిల్లిముంత రాంబాబు బొర్రా పోతురాజు నడకుదుటి ఆంజనేయులు కార్యదర్శులుగా దాసరి మరియమ్మ బస్వాని నాగ బుజ్జి వైదాని దుర్గ గ్రామ కమిటీ కోశాధికారిగా రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు డి సి చైర్మన్ బొర్రా ఏడుకొండలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి పాటుపడుతూ, నిడమర్రు గ్రామాన్ని టిడిపి కంచుకోటగా రూపుదిద్దడానికి మీరందరూ కృషి చేయాలని పేర్కొంటూ అధ్యక్షునిగా ఎన్నికైన వేముల హరిబాబును కార్యవర్గ సభ్యులందరికి పేరుపేరునా అందరిని డీసీ చైర్మన్ ఏడుకొండలు బస్వానీ బంగారాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

## చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరెస్టు ను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలి

● వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్



**పెనుగంచిప్రోలు, జూన్ 18 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో రోజురోజుకు అక్రమ అరెస్టులకు పరాకాష్ట చేరుకునా యని కన్నమాల పేర్కొన్నారు. విచిత్రం ఏమిటంటే అధికారులు , క్రింద స్థాయి సిబ్బందిని బలి చేసే ప్రయత్నాలు ఈ రాష్ట్ర దౌర్భాగ్య పాలనకు నిదర్శనం అన్నారు. జత్వాని కేసులో ముగ్గురు ఐపీఎస్ అధికారులను, మద్యం కేసులో ఐఏఎస్ అధికారులను, అరెస్టులలో సాక్ష్యం చెప్పమని పోలీసులే పోలీసులన్నీ చిత్రహింసలకు గురి చేయటం, ఇది రాక్షస పాలనకు నిదర్శనమన్నారు. ఏమాత్రం కేసుకు సంబంధంలేని, వ్యక్తుల ను టార్గెట్ చేసి అరెస్టులకు తెరలేపిన ఉదంతాన్ని సాక్షాత్తు సుప్రీంకోర్టు తీవ్రంగా, మందలించిన రాష్ట్ర హైకోర్టు కూడా పోలీసు అధికారులపై అనేక సందర్భాల్లో తీవ్రమైన పదజాలాలను ఉపయోగించి సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్న రాష్ట్ర పోలీస్ డీజీపీకి అక్షింతలు వేసిన సందర్భం, మనందరికీ తెలిసిందే కాబట్టి నేటి కూటమి ప్రభుత్వ విధానాలపై మేధావులు మౌనంగా ఉంటే ప్రజాస్వామ్యం పాలనకు అర్థం లేదు, కాబట్టి మేధావులు ఎంతో ఆలోచించాలి మామనవి అన్ని కన్నమాల శా మ్యూల్ విలేకర్ల సమావేశం తెలిపారు.

## స్వరరాగావధానం తెలుగువారి మహత్తర శక్తి

- డల్లాస్‌లో ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్





**విజయవాడ, జూన్ 18 (వార్తాప్రభ) :** స్వరరాగావధానం ప్రక్రియ తెలుగువారి మహత్తర శక్తి అని విశ్వ హిందీ పరిషత్ అధ్యక్షుడు, పద్మ భూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అన్నారు. అమెరికా – డల్లాస్‌లో తానా–టాంటెక్స్ సంయుక్త ఆధ్వర్యంలో అడుసుమిల్లి రాజేష్, దేవినేని పరమేష్ సమన్వయంలో గరికపాటి ప్రభాకర్‌చే స్వరరాగావధానం తెలుగు సాహితీ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ అవధానం తెలుగువారి సంపద అన్నారు. సాహిత్య అవధాన ప్రక్రియ తిరుపతి వేంకట కవులు, కొప్పరపు కవుల ద్వారా విశేష ప్రాచుర్యంలోకి వచ్చిందని, సంగీతం ద్వారా రాగాలను ఆధారం చేసుకుని స్వరరాగావధానం పేరిట సరికొత్తగా అవధాన ప్రక్రియను తీసుకురావడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు. గరికపాటి ప్రభాకర్ ఈ ప్రక్రియను బహుళ ప్రాచుర్యంలోకి తీసుకుని వచ్చి, శిష్య బృందాన్ని తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డా. తోటకూర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన రేషన్ సరఫరా డీలర్లు



**విస్సన్నపేట,జూన్ 18 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో కొండపర్వ గ్రామానికి చెందిన రేషన్ డీలర్ డివి రామారావు శివ ఐక్యం చెందడంతో ఆయన పార్థివ దేహానికి మండలంలోని రేషన్ డీలర్లు పూలదండలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం నాగేశ్వరరావు, జమలయ్య ఏ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫైనాన్షియల్ ఇన్ క్లూజన్ అమలు పై నితి అయోగ్ బృందం సమీక్ష



**పెనుగంచిప్రోలు, జూన్ 18 (వార్తాప్రభ) :** ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ లో భాగంగా పెనుగంచిప్రోలు బ్లాక్ లో ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ అమలుపై నితి ఆయోగ్ బృందం సమీక్ష..ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ లో భాగంగా నితి ఆయోగ్ బృందం ఎన్‌టిఆర్ జిల్లా పెనుగంచిప్రోలు బ్లాక్ కి వచ్చి, ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ (ఆర్థిక చేరుదల) యొక్క అమలు స్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడిఓ శ్రీను, బ్లాక్ లో ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ బాగా అమలవుతోందని తెలిపారు. ఏబీపీ కోఆర్డినేటర్ మోహన్ సందీప్, ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ ను ఏ విధంగా అమలు చేస్తున్నామో, దాని ప్రభావం ప్రజలపై ఎలా ఉందో వివరిస్తూ వివరంగా ప్రెజెంటేషన్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీఎమ్ సుశీల వెలుగు సిబ్బంది, మరియు ఇతర కీలక సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక సేవల వినియోగాన్ని పెంచడం లక్ష్యంగా ఉన్న ప్రభుత్వ విధానాలపై నితి ఆయోగ్ దృష్టి సారించింది.

## ఏడిబి రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ, జూన్ 18 (వార్తాప్రభ) :** సాగరమాల పథకంలో భాగంగా కాకినాడ బీచ్ నుండి రాజానగరం వరకు అభివృద్ధి చేస్తున్న రోడ్డు ఆధునికరణ, విస్తరణ పనులను కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పరిశీలించారు. ఇటీవల కాలంలో రోడ్డు విస్తరణ పనులు నత్త నడకన సాగుతుండడంతో స్వయంగా రంగంలోకి దిగిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ బుధవారం సంబంధిత అధికారులు, గుత్తేదారులతో కలిసి ఉండూరు జంక్షన్ వద్ద రోడ్డు విస్తరణ పనులను, అలాగే సామర్లకోట సమీపంలో నిర్మాణంలో ఉన్న ఫ్లై ఓవర్ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడిబి రోడ్డు విస్తరణ పనులపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.

# సీఎం సహాయనిధి పేదల పాలిట వరం

-తోటకూర వజ్రేష్ యాదవ్, మల్లెపూల శ్రీకాంత్ యాదవ్.



**జవహర్ నగర్, జూన్ 17:(వార్తా ప్రభ)**ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరమని మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తో కలిసి చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పేద మధ్యతరగతి కుటుంబాలకు ఈ పథకం ఎంతో లబ్ది చేకూరుతుందని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని కాసోజు సోమాచారి కి 60,000 రూపాయల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దయాకర్ చారి, కాసోజు యాకచారి, తదితరులు పాల్గొన్నారు.

# అరుణ్ కుమార్ జైన్ ను సత్కరించిన నూర్ అహ్మద్ అలీ



**మల్కాజిగిరి జూన్ 18 (వార్తాప్రభ ప్రతినిధి):** సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ పదవీ విరమణ సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ముందుగా వీడ్కోలు పార్టీ సెంట్రల్ ఆఫీస్ లో డాక్టర్ శంకర రావు జనరల్ సెక్రటరీ ఆద్వర్యంలో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రైల్ నిలయం బ్రాంచ్ మద్దూర్ యూనియన్ మాజీ వైస్ చైర్మన్, జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల సలహా సమితి సభ్యులు నూర్ అహ్మద్ అలీ అరుణ్ కుమార్ జైన్ ను శాలువాతో సత్కరించారు. గత 8 ఏళ్లుగా ట్రైన్ ట్రావెల్లర్స్ అసోసియేషన్ తో సత్ సంభందాలు ఉండడంతో మల్కాజ్ గిరి, నిజామాబాదద్ , మహబూబ్ నగర్, కర్నూలు స్టేషన్ల అభివృద్ధికి కృషి చేయడమే కాక, తన విజ్ఞప్తి ని మన్నించి అమృత్ భారత్ స్టేషన్ స్కీం మల్కాజ్ గిరి స్టేషన్ ను చేర్చి ప్రయాణికుల సౌకర్యాలను మెరుగు పరుస్తున్నందుకు హైదరాబాద్ ప్రయాణికుల తరపున అరుణ్ కుమార్ జైన్ కు నూర్ ధన్యవాదాలు తెలిపారు.

# అభివృద్ధి పనులను తక్షణం పూర్తి చేయండి

**అధికారులకు కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీష్ గౌడ్ సూచన**



**శేరిలింగంపల్లి,జూన్ 18 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని హాఫీజ్ పెట్ డివిజన్ లో అభివృదే ధ్యేయంగా హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత గౌడ్ తో కలిసి పర్యటించిన వి జగదీశ్వర్ గౌడ్.డివిజన్ పరిధిలోనిసాయి నగర్ బస్తీ,గేజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ,హేమ దుర్గ టవర్స్,జనప్రియ అపార్ట్మెంట్స్ మరియు డాల్ఫిన్ టవర్స్ నందు ఏఈ ప్రతాప్,హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్బి మేనేజర్ హరి ఇతర అధికారులు,స్థానిక కార్పొరేటర్ పూజిత గౌడ్ తో కలిసి బస్తీలో పర్యటించారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా బస్తీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు,బస్తీలో నూతనంగా చేపటాల్సిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు..ఈ సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతోందని,తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ యాదగిరి గౌడ్,కనకమామిడి నరేంద్ర గౌడ్,సుదర్శన్,సంజు సాగర్,ముజీబ్,కామోజీ,లాలూ పటేల్,హమీద్,కాసిం,కృష్ణ,పాషా,మల్లేష్, సంతోష్,విల్సన్,శివప్ప తదితరులు పాల్గొన్నారు..

# ఆటో నుండి పడి విద్యార్థి రిహాన్ మృతి

**బెల్లంపల్లి జూన్ 18 (వార్తాప్రభ)** ఆటోల నుండి పడి విద్యార్థి రిహాన్ (6) మృతి వివరాల్లోకి వెళ్తేబెల్లంపల్లి పట్టణం బాపూక్యాంపు బస్తిలోని ఎడ్ కేర్ పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న రిహాన్ ( 6 ) స్కూల్ నుండి ఆటోలో ఇంటికి వెళ్తున్నా సమయంలో సుభాష్ నగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో పంది రోడ్డుకు అడ్డం రావడంతో పందిని తప్పించబోయి ఆటో కట్ చేయడంతో ఆటోలో కూర్చున్న రిహాన్ కింద పడిపోయి తలకు తీవ్ర గాయాలయ్యాయి, తీవ్ర గాయాలైన రిహాన్ ను బెల్లంపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు, ఆసుపత్రి లో పరిశీలించిన వైద్యులు అప్పటికె రిహన్ మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారు...పట్టణంలోని సుభాష్ నగర్ కు చెందిన కలుగుర సంతోష్ జ్యోతి లకు ఇద్దరు సంతానం రిహన్ పెద్దవాడు, కూతురు సమన్వి కుమారుడు రిహన్,మృతి చెందడం తొ ఆసుపత్రి లో తల్లిదండ్రులు కన్నీరు అందరిని కలచివేశాయ్...

# పేద, బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతి సి.ఎం.ఆర్.ఎఫ్. పథకం

**ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**




**కుత్బుల్లాపూర్ జూన్ 18 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం 129వ డివిజన్ పరిధిలోని టీఎస్ఐఐసీ కాలనీకి చెందిన రామచందర్, (57) తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతుండగా, మెరుగైన వైద్య చికిత్స కోసం వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ని సంప్రదించారు. ప్రజా సంక్షేమాన్ని ప్రథమ ప్రాముఖ్యతగా తీసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించగా, బుధవారం స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ఎల్.ఓ.సి.చెక్కును లబ్ధిదారుడు రామచందర్ కుటుంబానికి చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అవసరమైన, అర్హులైన ప్రతీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలనే లక్ష్యంతో సి.ఎం.ఆర్.ఎఫ్. పథకం అమలవుతోందని, నిత్యం ప్రజల పక్షాన నిలబడి పేదప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే నాయకుడు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని, అర్హులైన ప్రతీ ఒక్క నిరుపేద సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎండీ సిద్దిక్, నాయకులు చెక్కా సురేష్, హెచ్.ఎ.ఎల్. బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పునర్నిర్మాణం కోసం ఎన్ఓసి పర్మిషన్ లెటర్.

● **విద్యార్థుల, ఉపాధ్యాయుల ఇబ్బందులను పార్లమెంట్ సభ్యులు విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి ఇంచార్జ్ రవికుమార్ దృష్టికి తీసుకెళ్లిన బోయిని మహేష్ యాదవ్**



**శేరిలింగంపల్లి,జూన్ 18 (వార్తాప్రభ):**ఇటీవల కురిసిన భారీ వర్షం కారణంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలలో వరద నీరు చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ స్థానిక నాయకులతో కలసి పాఠశాలను సందర్శించారు.విద్యార్థులు సహా ఉపాధ్యాయుల గోడును గమనించిన మహేష్ యాదవ్ వెంటనే విషయాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు%ు%శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ సహా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వరరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.దీనితో పూర్వాపరాలు తెలుసుకున్న వారు సానుకూలంగా స్పందించి వారి లెటర్ హెడ్ ద్వారా రంగారెడ్డి జిల్లా డిఈఓ కి సమస్యలను వివరించి పాత పాఠశాలను తొలగించి ఒక్క సాఫ్ట్ వెర్ కంపెనీ వర్తుస కార్పొరేషన్ ద్వారా నూతన భావన,తరగతి గదులను పునర్నిర్మాణం చేసి ఆలాగే అప్ గ్రేడింగ్ 10వ తరగతి వరకు పెంచడంతో పేద మధ్య తరగతి ప్రజలకు లబ్ది జరుగుతుందని డిఈఓ కి లెటర్ ద్వారా వివరించడంతో వారు వెంటనే స్పందించి పాఠశాల పునర్నిర్మాణం కోసం విద్యాశాఖ అధికారి పూర్ణచంద్రరావు చేతుల మీదగా ఎన్ఓసి పర్మిషన్ లెటర్ ను బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రమణయ్య,సురేష్ కురుమ,సత్యనారాయణ,కుమార్,శివ ముదిరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# లైఫ్‌లైన్ తులసి హాస్పిటల్ లో ఇద్దరు సోదరీమణులకు ఒకే రోజు బారియాట్రిక్ సర్జరీని విజయవంతంగా నిర్వహించారు.




**కాప్రా, జూన్17:(వార్తా ప్రభ)**సమగ్ర వైద్య సేవలను అందించడంలో ప్రసిద్ధి చెందిన లైఫ్ లైన్ తులసి హాస్పటల్ ఒక సంచలనాత్మక విజయం సాధించారు. ఒకేరోజు ఇద్దరు విదేశీ సోదరీమణులకు బారియాట్రిక్ శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. తద్వారా వారికి ఆరోగ్యం శక్తికి కొత్త మార్గాన్ని అందించింది .36, 29 సంవత్సరాల గల ఈ సోదరిమణులు ఒకరు 106.6 కిలోలు మరొకరు 91.8 కిలోల బరువు కలిగి ఉన్నారు. అనారోగ్యకరమైన ఉపకాయం కారణంగా తీవ్రమైన ఆరోగ్య సమస్యలను సవాళ్లను ఎదుర్కొంటున్నారు. హాస్పిటల్ చైర్మన్ మరియు చీఫ్ సర్జన్ డాక్టర్ జెఎస్ రాజ్ కుమార్, బారియాటరిక్ సర్జన్ %ు% జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనిరుద్ రాజ్ కుమార్ సారథ్యంలో ఈ శస్త్ర చికిత్స మంగళవారం ఎటువంటి సమస్యలు లేకుండా పూర్తి అయ్యాయి. ఈ మైలురాయి సాధించడం గురించి డాక్టర్ జె ఎస్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఉభకాయానికి ఆలస్యం చేయకుండా చికిత్స చేయాలని ఇది ఆకస్మిక గుండెపోటు అధిక రక్తపోటు మూత్రపిండాల వ్యాధులు ఇతర ప్రాణాంతక పరిస్థితులకు దారితీసి ఒక టైం బాంబ్ వంటిదని సాంప్రదాయ పద్ధతుల ద్వారా బరువు తగ్గడానికి కష్టపడుతున్న అధిక ఉబకాయం ఉన్న రోగులకు బారియాట్రిక్ మోటోబాలిక్ శస్త్ర చికిత్స శాస్త్రీయంగా నిరూపితమైన పరిష్కారమని అన్నారు.శస్త్ర చికిత్స తర్వాత ఇద్దరు సోదరీమణులు వారి పరిస్థితుల్లో ఆశాజనకమైన మెరుగుదలను కనబరిచారు. అధిక రక్తపోటు, స్లిప్, కొవ్వు, కాలేయం, కీళ్లనొప్పులు, తగ్గాయి వంటివి అని అన్నారు. డాక్టర్ అనిరుద్, రాజ్ కుమార్, మాట్లాడుతూ ఇది కేవలం శస్త్ర చికిత్స విజయం మాత్రమే కాదు ఇద్దరు సోదరీమణులకు ఆరోగ్యకరమైన సంపూర్ణమైన జీవితానికి నాంది రాబోయే నెలల్లో వారు స్థిరంగా బరువు తగ్గడం మొత్తం ఆరోగ్యం శక్తి గణనీయంగా మెరుగుపడుతుందని ఆశించవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ డాక్టర్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ కు ఘన నివాళి



**శేరిలింగంపల్లి,జూన్ 18 (వార్తాప్రభ):**జె.ఆర్.సి కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన జూబ్లీహిల్స్ శాసన సభ్యులు,దివంగత మాగంటి గోపీనాథ్ దశ దినకర్మ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు,ఎమ్మెల్సీ దాసోజ్ శ్రావణ్ కుమార్,కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి గోపీనాథ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సోదర సమానుడు,దివంగత మాగంటి గోపీనాథ్ అకాల మరణం అత్యంత బాధాకరం,నను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది అని,అనారోగ్యంతో అయన మరణించారన్న వార్త తీవ్రంగా బాధించిందని అన్నారు.ఆయన లేని లోటు తీరనిది అని,మాగంటి కుటుంబ సభ్యులకు,శ్రేయభిలాషులకు,అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను అని,వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ముందుకు సాగాలని.. వారికి భగవంతుడు ధైర్యాన్ని,శక్తిని ఇవ్వాలని కోరుకున్నారు.ఆయన ఆత్మకు సద్గతులు కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.మృదు స్వభావి,సౌమ్యుడు,రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చిన వారి జీవితం ఎంతో మందికి ఆదర్శం అని మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచి జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి నిత్యం ఎనలేని కృషి చేసారు అని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో అడుసుమిల్లి వెంకటేశ్వర రావు,పాతురి వెంకట్రావు,సాంబశివరావు,విజయ్ కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ఎంపికైన ఝాన్సీ రెడ్డి కి శుభాకాంక్షలు

**తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్**



**తొర్రూర్ జూన్ 18 (వార్తా ప్రభ)**నూతన తెలంగాణ టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలుకి బుధవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టిపిసిసి) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గా ఎంపికైన శుభ సందర్భంగా, సూర్య తెలుగు దినపత్రిక తొర్రూరు డివిజన్ ఆర్ సి రిపోర్టర్ , తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్(టీజేఏ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్, ఝాన్సీ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ మాట్లాడుతూ, ఇలాంటి ఉన్నత పదవులు మరెన్నో అధిరోహించి, పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు, ఝాన్సీ రెడ్డి అమూల్యమైన సేవలు అందించాలని, కోరారు. ఈ పదవి రావడం, పాలకుర్తి నియోజకవర్గానికి కాంగ్రెస్ అధిష్టానం అందించిన, అరుదైన గౌరవమని, ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో అతి తక్కువ కాలంలోనే ఝాన్సీ రెడ్డి సముచిత స్థానం సంపాదించి, ప్రతిభకు దగ్గ గుర్తింపు లభించడం,, అభినందనీయమన్నారు. ఝాన్సీ రెడ్డి, కలకాలం ఆయురారోగ్యాలతో, సకల సౌభాగ్యాలతో, నిండా నూరేళ్లు, చల్లగా ఉండాలని సురేందర్ ఆకాంక్షించారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# రైతు భరోసా నిధులను సద్వినియోగం చేసుకోవాలి

***మండలంలో అర్హులైన రైతులు 6090 మంది రైతు భరోసా పథకం నిధులు రూ. 6,57,98,575/- మండల వ్యవసాయ అధికారిణి జి.నర్మద***




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)**సుజాతనగర్, తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రైతు భరోసా పథకం నిధులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి జి నర్మద ఒక ప్రకటనలో తెలిపారు బుధవారం స్థానిక మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.... సుజాతనగర్ మండల పరిధిలో రైతు భరోసా పథకం కింద 6090 మంది రైతులకు రైతుబంధు నగదు చెల్లింపునకు వ్యవసాయ శాఖ ఆన్లైన్ చేసిన రైతుల వివరాలను ట్రెజరీకి అందించామని తెలిపారు. ఆన్లైన్ చేసిన 6,090 మంది రైతులకు రూ. 6,57, 98,575/- ల నగదు రైతులకు చెల్లింపునకు బిల్లులు ట్రెజరీకి పంపించడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకం కింద నగదు రైతు ఖాతాలో త్వరలో జమ అవుతాయని తెలిపారు. రైతు ఖాతాలో జమ అయిన తమ నగదును వ్యవసాయ అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలని, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు వంటి వ్యవసాయ ముందస్తు పెట్టుబడుల కోసం సద్వినియోగం చేసుకొని, ఆర్థిక భరోసా పొందాలని సూచించారు. రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తమ పంటలను విత్తుకోవాలని, చీడపీడల నివారణకు ఉపయోగపడే సరైన విత్తనాలను ఎంచుకొని, అధిక దిగుబడులు పొంది ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆమె ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఏఈవోలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకుందాం

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ జూన్ 18 (వార్తాప్రభ) :** తెలంగాణలో విశేషమైన ఆధ్యాత్మిక ఉత్సవంగా బోనాల పండుగను ప్రతి ఏటా ప్రజలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఈ ఉత్సవాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అమ్మవారి ఆలయాలకు నిధులు మంజూరు చేస్తోందని ఆయన తెలిపారు. అర్హత (రిజిస్ట్రేషన్) కలిగిన ఆలయ కమిటీలకు నిధుల కోసం దరఖాస్తులను ఈ నెల 25వ తేదీలోగా చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు 1) కమిటీ లెటర్‌ప్యాడ్,2) బ్యాంక్ ఖాతా వివరాలు,3) సభ్యుల ఆధార్ కార్డు ప్రతులు,4) ఆలయానికి సంబంధించిన 3 ఫొటోలు...5) ప్రతీ కాపీ పై కమిటీ స్టాంపు ముద్రించి జతపరచాలని, దరఖాస్తుల చివరి తేదీ జూన్ 25 అని సూచించారు.

# స్మశాన వాటికలో సరైన సౌకర్యాలు కల్పించాలి

***ఎం సి పి ఐ యు పార్టీ డిమాండ్***

**బెల్లంపల్లి జూన్ 18 (వార్తాప్రభ)** బెల్లంపల్లి పట్టణంలోని ఏం సి పి ఐయూ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లి పోచమ్మ గుడి దగ్గర స్మశాన వాటికలో సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వాలు పాలకులు మారిన పోచమ్మ గుడి దగ్గర స్మశాన వాటిక మాత్రం ఎలాంటి సౌకర్యాలకు నోచుకోవడం లేదని అన్నారు గతంలో కోటి రూపాయలతో కాంపౌండ్ నిర్మించినప్పటికీ స్మశాన వాటికకు గేటు లేకపోవడం వాచ్ మెన్ కూడా నియమించకపోవడం చాలా బాధకరం అని అన్నారు.స్మశాన వాటికలో బోరు వేసినప్పటికీ బోరును మరమ్మతులు చేయించకుండా అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందించి పోచమ్మ గడ్డ దగ్గరలో ఉన్న స్మశాన వాటికలో సరైన వసతులు ఏర్పాటు చేసి బెల్లంపల్లి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా చూడాలని ఎం సిపిఐ పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, మండల కార్యదర్శి ఆరేపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు

# ఎడిటోరియల్

## నాగబాబా లేక బాల శౌరీనా ?

: ఈ ఏడాది వర్షాకాల సమావేశాలు జూలై 21 నుంచి మొదలు కాబోతున్నాయి. అవి ఆగస్టు రెండో వారం దాకా కొనసాగనున్నాయి. ఆ తరువాత స్వతంత్ర దినోత్సవం వేడుక చూసుకుని కేంద్ర మంత్రి వర్గాన్ని విస్తరించేందుకు మార్పులు చేర్పులు చేసేందుకు ముహూర్తం నిర్ణయించారని అంటున్నారు. అంటే ఆగస్టు మూడవ వారంలో కేంద్ర మంత్రి వర్గంలో భారీ మార్పులు ఉంటాయని ఢిల్లీ వర్గాల భోగట్టా. ఈసారి మంత్రివర్గ విస్తరణలో వచ్చే ఏడాది దేశంలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు ప్రాధాన్యత ఇస్తూ అక్కడ కొత్త వారిని తీసుకుంటారు అని అంటున్నారు. అలా తమిళనాడు నుంచి అక్కడ రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు అన్నామలైకి చాన్స్ కచ్చితంగా ఉంటుందని చెబుతున్నారు. అలా పశ్చిమ బెంగాల్ నుంచి కూడా బలమైన నేతలు ఒకరిద్దరికి చాన్స్ ఉంటుందని చెబుతున్నారు. ఈ క్రమంలో ఏపీ నుంచి ఒకరికి మంత్రి పదవి ఇస్తారని అంటున్నారు. ఆ కోటా జనసేనదే అని చెబుతున్నారు. ఏపీ నుంచి టీడీపీ బీజేపీకి కేంద్ర మంత్రివర్గంలో స్థానం ఉంది. అయితే జనసేనకు మాత్రం అవకాశం దక్కలేదు. నిజానికి గత ఏడాది జూన్ 9న మూడవసారి మోడీ ప్రభుత్వం కొలువు తీరినపుడే జనసేనను అడిగారని కూడా చెప్పుకున్నారు. అయితే నాగబాబుని దృష్టిలో ఉంచుకుని తర్వాత చూద్దామని ఆ పార్టీ అధినాయకత్వం చెప్పిందని ప్రచారం సాగింది. అలా కేంద్ర మంత్రివర్గంలో మార్పులు ఎపుడు జరిగినా జనసేనకు ఒక మంత్రి పదవి రిజర్వు అయిపోయింది అని అంతా చెప్పుకున్నారు. కానీ అనూహ్యంగా నాగబాబు రాజ్యసభకు కాకుండా ఎమ్మెల్సీ అయ్యారు. ఆయనకు ఏపీ కేబినెట్ లో మంత్రి పదవి ఇస్తారని కూడా ప్రచారం సాగుతోంది. అయితే అది ఇప్పటి దాకా జరగలేదు. దాంతో పాటు కేంద్ర మంత్రి వర్గ విస్తరణ అన్నది ఇపుడు ముందుకు రావడంతో నాగబాబుని కేంద్రంలోనికి తీసుకుంటారా అన్న చర్చ మొదలైంది. నాగబాబు ఎమ్మెల్సీ పదవిని వదులుకుని రాజ్యసభ ద్వారా ఎన్నికై కేంద్ర కేబినెట్లోకి వెళ్ళేందుకు వీలుంది. అయితే ఏపీలో చూస్తే 2026 జూన్ దాకా రాజ్యసభ ఖాళీలు లేవు. దాంతో ఏమి చేస్తారు అన్నదే ఇపుడు చర్చగా ఉంది. ఇక చూస్తే కనుక జనసేనకు ఇద్దరు ఎంపీలు ఉన్నారు. వారిలో ఒకరు మచిలీపట్నం ఎంపీగా ఉన్న వల్లభనేని బాలశౌరి. ఆయన సీనియర్ మోస్ట్ నేత. ఆయన కాంగ్రెస్ నుంచి రెండు సార్లు ఎంపీ అయ్యారు. అలాగే వైసీపీ నుంచి ఒకసారి జనసేన నుంచి ఒకసారి గెలిచారు. ఆయనకు కేంద్ర మంత్రి అయ్యేందుకు అన్ని రకాలుగా అర్హత ఉంది. దాంతో ఆయన పేరుని జనసేన అధినాయకత్వం ప్రకటిస్తుందా అన్నదే ఇపుడు చర్చగా ఉంది. అలా కాదు నాగబాబుని జాతీయ స్థాయిలో కీలకం చేయాలి అనుకుంటే ఆయన పేరుని చెబుతారు. మరో ఏడాదికి కానీ ఆయన రాజ్యసభ మెంబర్ కాలేరు. దాంతో ఆగస్టులో జరిగే కేంద్ర మంత్రి వర్గ విస్తరణలో జనసేనకు చోటు ఉంటే అది తప్పకుండా బాలశౌరికే వెళ్తుంది అని అంటున్నారు. అయితే ఇక్కడో అవకాశం ఉంది. మరోసారి జరిగే మంత్రి వర్గ విస్తరణలో జనసేన కేంద్ర కేబినెట్ లో చేరుతుందని చెప్పి ఇపుడు బెర్త్ ని కాదనుకోవడం. అలా భవిష్యత్తు అవకాశాల కోసం అట్టేబెట్టుకోవడం. ఎటూ కళ్ళు మూసుకుంటే ఏడాది ఇట్టే తిరిగిపోతుంది. దాంతో ముందు రాజ్యసభ ఎంపీగా నాగబాబు నెగ్గితే మరోసారి జరిగే విస్తరణలో ఆయన కేంద్ర మంత్రి అవుతారు అని అంటున్నారు. ఏది ఏమైనా నాగబాబు కేంద్ర మంత్రి కావాలన్న వాదనే జనసేనలో ఎక్కువగా ఉంది అని ప్రచారం సాగుతోంది. చూడాలి మరి జనసేనకు కేంద్ర మంత్రి పదవి అన్న ప్రచారంలో అసలు వాస్తావాలు ఏమిటో అన్నది.

## పచ్చి రొట్ట ఎరువులపై రైతులకు అవగాహన

**రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి...ఎంఏవో పి.ఎస్ హిమబిందు**



**చేజర్ల జూన్ 18 (వార్తాప్రభ)** మండల పరిధిలో తూర్పుపల్లి మాముదూరు రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.ఎస్ హిమబిందు మాట్లాడుతూ రైతులకు పచ్చి రొట్ట ఎరువులు వాటి ప్రాముఖ్యత వరిలో మొలకల శాతం నిర్ధారించుట విత్తన శుద్ధ గురించి నారుమడిలో యాజమాన్యం గురించి అవగాహన కల్పించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలు పొందాలంటే రైతుల తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలి అని తెలియజేశారు. అదేవిధంగా సబ్సిడీ ద్వారా పచ్చిరొట్ట ఎరువులు జనుము జీ లుగా పిల్లి పెసర తమ యొక్క రైతు సేవ కేంద్రంలో తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతు జాబితాను ఆయా గ్రామంలో రైతు సేవ కేంద్రంలో ఉంచుతామని తెలియజేశారు. కార్యక్రమంలో ఏఈఓస్ ఎల్ సుజాత డి.వి.సుబ్బారావు వి.ఏఎలు నితీష్ కుమార్ శ్రీను మరియు రైతులు పాల్గొన్నారు.

## చంద్రగిరి వైకాపా నేతల అందోళన

**తిరుపతి, జూన్ 18 (వార్తాప్రభ)** మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరెస్ట్ కు నిరసనగా చంద్రగిరి వైసీపీ నాయకులు ఆందోళనకు దిగారు. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ అంబేద్కర్ విగ్రహం వద్దకు అభిమానులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అక్రమంగా అన్యాయంగా అరెస్టు చేశారని నెలరోజుల తర్వాత ఎందుకు ఇంతటి దారుణమైన ఆలోచన చేశారంటూ ఆరోపించారు. లిక్కర్స్ కేసులో సంబంధం లేకుండా చివరిగా ఎందుకు అరెస్టు చేశారంటూ ప్రశ్నించారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నగరాల కులస్తుల సంక్షేమమే ధ్యేయంగా పాటు పడతా....

- ప్రభుత్వం అందించే సాంఘీక సంక్షేమ పథకాలు అందరికీ అందేలా శ్రమిస్తా..
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శ్రీ నగరాల సంఘం అధ్యక్షులు నల్లాని సూర్యారావ



**విజయవాడ పశ్చిమ జూన్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మారుమూల ప్రాంతాల్లో కూడా ఉన్న నగరాల కులస్తుల అందరి సంక్షేమం కోసమే నిరంతరం కృషి చేస్తానని,అలాగే ఏ ప్రభుత్వమైనా గానీ తమ కులస్తులకు అందించే సంక్షేమ పథకాలు అమలు జరిగేనా చూస్తానని శ్రీ నగరాల సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన శ్రీ గౌతమ్ విద్యా సంస్థలు అధినేత విద్యసేవా రత్న అవార్డు గ్రహీత నల్లాని సూర్యారావు తెలిపారు. నగరాల కులస్తులకు రాష్ట్ర అధ్యక్షుడు హెూదాలో ఏంచేయగలరని “”వార్తా ప్రభ దినపత్రిక ప్రతినిధి”“ అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ పై విధంగా నగరాల కులస్తులకు హామీ ఇచ్చారు. ఇకనుండి రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ జిల్లాల్లో...కమిటీలు, మండలం, గ్రామాల్లో అంకిత భావంతో పనిచేసే చురుకైన యువతని నగరాల సంఘం సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. 2004 ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో కొన్ని జిల్లాల్లో మాత్రమే నగరాల కులస్తులను ఆనాటి ముఖ్యమంత్రి దివంగత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి బి సి కులస్తులు జాబితాలోకి అవకాశం ఇచ్చారు. కాలక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వున్న నగరాల కులస్తులు అందరూ బి సి కేటగిరీలోకి తెప్పించుకొన్న ఘనత శ్రీ నగరాల సంఘం రథసారథులదేనని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. శ్రీ నగరాల సంఘం రాష్ట్ర కార్యవర్గంలో 20 మంది స్వచ్ఛంద సేవకుల కృషి వల్లే ఆనాటి దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు చొరవతో శ్రీశైలంలో అరెకరం( 50 సెంట్లు) విస్తీర్ణంలో నగరాల కులస్తుల నిత్యాన్నదాన సత్రం నిర్మాణం చేపట్టామని తెలిపారు.దాతలు ఎంతో పెద్దమనస్సులో ముందుకు రావడంతో అన్నదాన సత్రం శరవేగంగా ఆధునిక హంగులతో రూపుదిద్దు కొంటుందని సూర్యారావు వివరించారు. ఇదిలావుండగా శ్రీ నగరాల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిభా వంతులైన పేద విద్యార్థులకు ఉపకారం వేతనాలు, వృద్ధ మహిళలకు పింఛన్లు, చీరలు,దుప్పట్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఐతే అదే సంప్రదాయం పాటిస్తూ ఇంకా ఎక్కువ మంది లబ్ధి పొందేలా...ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సూర్యారావు తెలిపారు .అలాగే తనపై ఇంతటి బృహత్తర బాధ్యత ఉంచిన శ్రీ నగరాల సంఘం పెద్దలు నమ్మకం వమ్ము కాకుండా తన పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని ఆయన తెలిపారు.

# కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో సహకార సంఘాల సిబ్బందికి కంప్యూటరీకరణ శిక్షణ




**మచిలీపట్నం జూన్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)** కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కేంద్ర కార్యాలయంలో కృష్ణా జిల్లాలోని సహకార సంఘాల సిబ్బందికి సంఘాల కంప్యూటరీకరణపై బుధవారం శిక్షణా తరగతులను అధికారికంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ నెట్టెం శ్రీ రఘురాం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి కృష్ణా జిల్లాలోని 213 సహకార సంఘాల్లో కంప్యూటరీకరణ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని, ఇకపై అన్నీ సంఘాలు డిజిటల్ మాధ్యమాల ద్వారా రైతులకు పారదర్శకమైన, వేగవంతమైన, నాణ్యమైన సేవలను అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అన్ని విభాగాలు కంప్యూటరీకరణ చేయాలనే ఉద్ధేశ్యంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వాట్సాప్ సేవా కార్యక్రమాలు సహకార సంఘాలకు అనుసంధానించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే గతంలో మీసేవ ద్వారా రైతులకు అందజేస్తున్న వన్ బి, అడంగల్ వంటి భూమి సంబంధిత పత్రాలను భవిష్యత్తులో సహకార సంఘాల ద్వారానే అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయడు టెక్నాలజీపరంగా అనేక మార్పులను గతంలోనూ ఇప్పుడు కూడా తీసుకురావటం జరిగింది. కేంద్ర ప్రభుత్వం కూడా సహకార సంఘాల ద్వారా రైతులకు అనేక సేవలను అందించే విధంగా చర్యలను చేపడుతోంది. పిఎసిఎస్ కంప్యూటరికరణ పూర్తి చేయుటకు అయ్యే ఖర్చులో 60%ను కేంద్ర ప్రభుత్వం, 30%ను రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన 10%ను నాబార్డ్ భరించుట జరుగుతుందని తెలియచేశారు. దేశంలో మిగిలిన రాష్ట్రాలలో డేటా మైగ్రేషన్ కొరకు అవుట్ సోర్సింగ్ సిబ్బంది సేవలు వినియోగించుకొనగా మన రాష్ట్రములో మాత్రము బ్యాంకు మరియు సంఘ సిబ్బంది డేటా మైగ్రేషన్ కార్యక్రమమును విజయవంతంగా పూర్తి చేయుట జరిగినదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తంగా ఉన్న అన్నీ సంఘాలను కంప్యూటరీకరణ ద్వారా వివిధ రకాలైన సేవలను అందించాలనే ఉద్ధేశ్యంతో ఒక ప్యాకేజ్ ను ప్రకటించి ఆత్మ నిర్భర్ అభియాన్ అమలులో భాగంగా రైతులకు వేగంగా అన్నీ రకాల సేవలు పిఎసిఎస్ ల ద్వారా అందించుటకు ఈ కార్యక్రమమును చేపట్టుట జరిగినది. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎ. శ్యామ్ మనోహర్, జనరల్ మేనేజర్ బి.యల్. చంద్ర శేఖర్ , ఆప్కాబ్ ఎ.జి.యం అశోక్, డి.పి.డి.యం జి. పవన్ కుమార్, టి. జగదీష్ బాబు, ఎన్ ఎల్ పి ఎస్ వి అధికారి విజయ సారధి, అసిస్టెంట్ మేనేజర్ టి. వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ తో పాటు కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్ ను కలిసిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)







**విజయవాడ పశ్చిమ జూన్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్ ను ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలవటంజరిగింది. పండ్లతోటల అభివృద్ధికి అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్ కు మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. దీనికి కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ స్పందిస్తూ... ఎపిలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తామన్నారు. అంతకు ముందు మంత్రి నారా లోకేష్ కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్ నుశాలువాతో సత్కరించి యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు లావు కృష్ణదేవరాయలు, మాగుంట శ్రీనివాసుల రెడ్డి, సానా సతీష్ బాబు, బైరెడ్డి శబరి పాల్గొన్నారు.

# యోగాతో ఎన్నో ప్రయోజనాలు

**- హెడ్మాష్టర్ గొర్తి వెంకట్ వెల్లడి**



**అనంతపురము, జూన్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)**యోగాను జీవనశైలిగా మలచుకుంటే అనేక ప్రయోజనాలున్నాయని రాయలసీమ ప్రజా సమాఖ్య అధ్యక్షులు, కక్కలపల్లి ప్రాథమిక పాఠశాల హెడ్మాష్టర్ గొర్తి వెంకటస్వామి అన్నారు. యోగా విశిష్టతను బుధవారం సాయంత్రం ఆయన వివరించారు. త్వరలో పాఠశాలల్లో రోజు ఒక గంట యోగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిపారు. ప్రాణాయామం, ఆసనాలు, ధ్యానం చేస్తే ఒత్తిడి ఉండదన్నారు. ప్రపంచ రికార్డులు తిరగరాసేలా ఎపిలో యోగా వేడుకలు జరిపిస్తున్నారన్నారు. యోగా కొన్ని ప్రాంతాలకో, కొంతమందికో పరిమితం కాకుండా అందరి జీవనశైలిలో భాగం కావాలన్నారు. ఒత్తిడిని తగ్గించేందుకు యోగా తప్పనిసరి అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిలో ప్రగాఢ మార్పు తీసుకురావాల్సిన కార్యక్రమన్నారు. యోగాంధ్ర- 2025 కార్యక్రమాన్ని నెలరోజుల పాటు నిర్వహిస్తున్నారని తెలిపారు. కనీసం రెండు కోట్ల మంది పాల్గొనాలన్నదే ప్రభుత్వ సంకల్పంగా పేర్కొన్నారు. అంతేకాక, పది లక్షల మందికిపైగా యోగా సర్టిఫికెట్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుందని వెల్లడించారు. ఈ నెల 21న విశాఖపట్నంలో ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు ఐదు లక్షల మందితో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి మోదీ హాజరవుతారని వెల్లడించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు యోగా నిర్వహిస్తారన్నారు.

## శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారికి పంచామృతా భిషేకం

**వేకువ జామున నుండే స్వామి వారిని దర్శించుకున్న వందలాది మంది భక్తులు**



**విజయవాడ పశ్చిమ జూన్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజక వర్గ పరిధిలోని 46 వ,డివిజన్ భీమనవారి పేట కొండవాలు ప్రాంతంలో మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్నశ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో బుధవారం పంచ ముఖ ఆంజనేయ స్వామి వారికి పంచామృత ఆ అభిషేకం నిర్వహించినట్లు ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్యం శాస్త్రి, సహాయాశకులు చింతలపాటి నాగ వెంకట పవన్ కుమార్ శర్మ, తెలిపారు, భీమన వారి పేట వద్ద వేంచేసి ఉన్న శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానములో ఆంజనేయ స్వామి వారికి అభిషేకం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి జన్మనక్షత్రం పూర్వాభాద్ర సందర్భముగా వేకువ జాము నుండే స్వామివారికి వివిధ రకాల ద్రవ్యాలతో స్వామివారికి అభిషేక కార్యక్రమ లు నిర్వహించామని వారు తెలిపారు, ప్రతి స్వామి వారి జన్మ నక్షత్రం పూర్వాభద్ర నాడు స్వామివారికి అభిషేకములు నిర్వహించడం ఈ దేవాలయంలో ఆనవాయితీగా వస్తుందని అన్నారు, ఈ అభిషేక కార్యక్రమాలకు వేకువ జాము నుండే వందలాది మంది భక్తులు స్వామి వారి అభిషేక కార్యక్రమంలో పాల్గొని కృపాకటాక్షాలు తీర్థప్రసాదాలను స్వీకరించారని తెలిపారు, ఈ కార్యక్రమం ఆలయ కమిటీ వారి పర్యవేక్షణలో నిర్వహించామన్నారు,

## మంత్రి నారా లోకేష్ తో పాటు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ను కలిసిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ పశ్చిమ జూన్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారత ఉపరాష్ట్రప్రతి జగదీప్ ధన్కర్ ను ఢిల్లీలోని ఆయన నివాసంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ను మంత్రి నారా లోకేష్ శాలువాతో సత్కరించి...226 రోజులపాటు 3,132 కి.మీ.ల మేర తాను చేసిన పాదయాత్రలో ఎదురైన అనుభవాలను కళ్లకుకడుతూ రూపొందించిన యువగళం పుస్తకాన్ని అందజేశారు. పాదయాత్ర ద్వారా ఎపి ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్ ను ఉపరాష్ట్రపతి ధన్కర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు లావు కృష్ణదేవరాయలు, మాగుంట శ్రీనివాసుల రెడ్డి, సానా సతీష్ బాబు, బైరెడ్డి శబరి పాల్గొన్నారు.

## రండి మా స్కూల్లో చేరండి - ఎస్ కే పి వి వి హిందూ హై స్కూల్ ఉపాధ్యాయులు,

**విద్యార్థులు అవగాహన ర్యాలీ**






**విజయవాడ పశ్చిమ, జూన్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వీధి బాలలు... చదువుకి దూరమైన పిల్లలు బడిబాట పట్టేలా అవగాహన కల్పించేందుకు కొత్తపేటలోనే ఎస్ కె పీ వీ వీ హిందూ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు అవగాహన కార్యక్రమాలను “ రండి మా స్కూల్లో చేరండి” అనే పేరుతో బుధవారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు తొలుత పాఠశాలలో అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బ్రాహ్మణ వీధి, చిట్టినగర్ అడ్డరోడ్డు ప్రాంతాలలో ఇంటింటికి కరపత్రాలు పంచిపెట్టి చదువుకుంటే వచ్చే ఫలితాల గురించి వివరించారు. పాఠశాలలో విద్యార్థులు సాధిస్తున్న అత్యుత్తమ ఫలితాలు, క్రీడలు, ఎన్సిసి, పనితీరును, ప్రభుత్వం, పాలకవర్గం విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు అమలయ్యే పథకాలు, సౌకర్యాలను వివరించారు. బడి బయట ఉన్న పిల్లలందరిని బడిలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు యు. వెంకటేశ్వరరావు, జె. ఆనంద కుమార్, కే. శ్రీనివాస్, డాక్టర్ ఎస్. వెంకటేశ్వరరావు, ఎస్. శ్రీనివాసరావు, ఐ. శశికళ, కె. కృష్ణ, ఉపాధ్యాయుల ప్రతినిధి బి. బ్రహ్మేశ్వర రావు పాల్గొన్నారు.

## సింహాగిరి లో యోగా ఆసనాలు

**సింహాచలం, జూన్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: నేడు సింహగిరిపై అంత ర్జాతీయ యోగా దినోత్సవ సన్నాహాలలో భాగంగా అనుభవజ్ఞులైన శిక్షకుల నేతృ -?వంలో ఆలయ అధికారులు, సిబ్బంది ధ్యాన పద్ధతులతో ప్రాణాయామం తదితర యోగాసనాలతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడంలో భాగంగా ఎంపీ భరత్ మాజీ ఎం ఎల్ సి మాధవ్ సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వెంద్ర త్రినాధరావు కొండపైన రాజగోపురం గోపురం ఎదురుగా యోగా ఆసనాలు వేశారు.

# కృష్ణాజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ గా బండి రామకృష్ణ.

## జీవితంలో మరపురాని ఘట్టాలు కృష్ణాజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ డీసీఎంఎస్ చైర్మన్

**మచిలీపట్నం జూన్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)** పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న బండి రామకృష్ణ కు అభినందనలు తెలిపిన జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు గడ్డంరాజు జనసేన పార్టీ నాయకులు. సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న తరుణంలో ఆయన జీవితంలోని కొన్ని మైళ్ళు రాళ్లుగా నిలిచిన విశేషాలు పాఠకుల కోసం. కైకలూరు ఆలపాడు గ్రామం రైతు కుటుంబం లో బండి వెంకటేశ్వరరావు బాపనమ్మ దంపతుల ఎనిమిదవ సంతానంగా బండి రామకృష్ణ. జన్మించిన గ్రామం నుండి బ్రతుకు దెరువు కోసం బందరు వచ్చారు. వ్యవసాయం తప్ప మరో ఎటువంటి ఉపాధి అవకాశాలు లేని రోజులు అవి. తల్లిదండ్రులకు ఎక్కువ సంతానం కావడంతో మధ్యతరగ జీవితాన్ని అనుభవించారు. 9 ఏళ్ల చిరుప్రాయంలో ప్రాథమిక దశలోనే విద్యకు స్వస్తి పలికారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు కారణంగా చిన్నతనంలోనే కుటుంబ బాధ్యతకు తన వంతు సాయం చేయాల్సి వచ్చింది. బాల కార్మికుడిగా హొటల్ లో పనిచేస్తూ కష్టాల కొలిమిలో రాటు దేలిన శ్రామికుడు గా జీవితంలో అంచలంచెలుగా ఎదిగారు. యుక్త వయస్సులో ఓ యువతి తో ప్రేమలో పడి , వివాహం చేసుకున్నారు. సామాజిక వర్గాలు వేరైనా అప్పట్లోనే ఆదర్శ వివాహం చేసుకున్న వారిలో బండి రామకృష్ణ ఒకరు. 1989లో భాగ్యలక్ష్మి వివాహం చేసుకున్నారు. సతీమణి ప్రోత్సాహంతో వ్యాపారంలో బాగా కలిసి వచ్చింది. మామయ్య ఆశీర్వాదం ఆయనను ముందుకు నడిపించింది. బండి రామకృష్ణ ,భాగ్యలక్ష్మి దాంపత్య జీవితంలో కుమారుడు విజయ్ , కుమార్తె ప్రియాంక సంతానం. ప్రియాంక (ఎంబిబిఎస్)ను డాక్టర్ ఆకాష్ (కార్డియాలజిస్ట్) డియం కు ఇచ్చి రామకృష్ణ దంపతులు వివాహం చేసినారు. తనయుడుబండివిజయ్ తండ్రికి తోడుగా వ్యాపార రంగంలో సహాయంగా ఉన్నారు ఆర్కే మెస్ ను స్థాపించి రుచి పరిశుభ్రతతో



పాటు నాణ్యమైన భోజనశాలగా అతి తక్కువ కాలంలోనేబందరు ప్రజల ఆశీస్సులతో ఆర్కే మెస్ అంటే ఒక బ్రాండ్ గా మారింది తనలో చదువుకోవాలనుకునే కాంక్షతీరకపోవడంతో విద్యారంగం వ్యాపారం లో అడుగుపెట్టి ఎంతోమంది చదువు లేని వారికి చదువును అందించడానికి ఆర్కె కాలేజ్ స్థాపించి విజయం సాధించారు. వీటితోపాటు గుడ్ టైం, ఆర్కే ప్యారడైజ్ ఆర్కే ఫ్యామిలీ రెస్టారెంట్ వ్యాపార సంస్థలు నెలకొల్పి వందలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించి వారి జీవితాలకు వెలుగు నింపిన విద్యాదాత బండి రామకృష్ణ. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో రామకృష్ణ దృష్టి రాజకీయాల వైపు మళ్లింది చెడ్డవాడి కన్నా మంచివాడు మౌనం దేశానికి ప్రమాదం అన్న సూక్తి ఆయనను కదిలించింది రామకృష్ణ ఎదిగిన వైనాన్ని తెలుసుకున్న పవన్ కళ్యాణ్ 2019లో మచిలీపట్నం నియోజకవర్గం నుండి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించారు. ఇలా ఆయనతొలిసారి రాజకీయ అరంగేట్రం ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడి 18,807 ఓట్లు( మద్యం డబ్బు పంపిణీ లేకుండా) సాధించారు ఇక్కడ ఒక విషయం గుర్తు చేసుకోవాలి తొలిసారి మచిలీపట్నం నియోజకవర్గంలో 2019 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ బహిరంగ సభలో సభకు రామకృష్ణ ని పరిచయం చేస్తూ బండి రామకృష్ణ వైపు తిరిగి హొటల్ సర్వర్ అని చెప్పమంటారా అని పవన్ కళ్యాణ్ సరదాగా అడిగారు రామకృష్ణ స్పందిస్తూ హొటల్లో కప్పులు ప్లేట్లు కడిగానని చెప్పండి అని పవన్ కళ్యాణ్ కు చెప్పడంతో తన వ్యాపార వృత్తిపై తనకున్న గౌరవాన్ని తెలియజేస్తుంది. ఆయన వ్యక్తిత్వం పవన్ కళ్యాణ్ కు అత్యంత చేరువయ్యేలా చేసింది ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉంటారు అనటానికి ఇది ఒక చిన్న నిదర్శనం మాత్రమే. వేలాది మంది ఉన్న బహిరంగ సభలో తన మూలాన్ని మర్చిపోకుండా తన జీవితం తెరిచిన పుస్తకమని అది అందరూ తెలుసుకొని కష్టపడితే సాధించలేనిది ఏమీ లేదు అని ఒకరికి చేతనైన పని మనకి ఎందుకు రాదు అని తనను తాను ప్రశ్నించుకుంటూ ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తూ జీవితంలో ముందుకు సాగటం నేర్చుకుంటారు. పేదవాడిగా పుట్టడం తప్పు కాదు అంది వచ్చిన అవకాశాన్ని అందుకుంటూ ఆకాశమే హద్దుగా ఎదగాలని తన జీవితంలో తాను పడ్డ కష్టాలను తెలియపరుస్తూ పొదుపుగా ఉంటే జీవితం అద్భుతంగా సాగుతుందని అనేక ప్రసంగాల్లో రామకృష్ణ తెలియజేస్తూ అందరూ బాగుండాలి అందులో నేనుండాలి అంటూ అందరి క్షేమం కోరుతూ అహం, ఈర్ష, అసూయ, రాఘద్వేషాలకు, అతీతంగా ఉండాలని సాటి వారికి సాయపడుతూ ఉన్నతమైన జీవితాన్ని గడపాలని వారి ప్రసంగాలు ప్రస్తావిస్తూ జీవిత విలువను తెలియజేస్తూ ఉంటారు. మచిలీపట్నంలో జరిగిన పదో ఆవిర్భావ సభకు 10 లక్షల మందికి బహిరంగ సభ ఏర్పాటుతోపాటు ఏ ఒక్కరికి ఇబ్బంది కలగకుండా భోజన సదుపాయాలు ఏర్పాటు చేసి వాటితో పాటు శీతల పానీయాలు పండ్లు మజ్జిగ రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన జన సైనికులకు అందించిన ఘనత బండి రామకృష్ణకు చెందుతుంది. 2024 ఎన్నికల్లో కూటమి ధర్మాన్ని పాటిస్తూ తాను ఎమ్మెల్యే సీటును త్యాగం చేసి పార్లమెంటు ఎన్నికల నిర్వహణ కార్యదర్శిగా పార్లమెంట్ పరిధిలోని అభ్యర్థుల గెలుపుతో పాటుకొల్లు రవీంద్ర , వల్లభనేని బాలశౌరి గెలుపుకు విశేష కృషి చేశారు. జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో కృష్ణాజిల్లా సహకార కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ డీసీఎంఎస్ చైర్మన్ గా మచిలీపట్నం బైపాస్ రోడ్ లోని సత్య కన్వెన్షన్ హాల్లో పదవి బాధ్యతలు స్వీకరించారు.

## యువత విద్యలోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలి

### జిల్లాస్థాయి వెయిట్ లిఫ్టింగ్ విజేత తిరుపతమ్మను అభినందించిన- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట జూన్ 18 (వార్తప్రభ)**ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ మున్సిపల్ స్టేడియంలో జూన్ 15, 16వ తేదీలలో జరిగిన జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఓపెన్ కేటగిరి 63 కేజీల విభాగంలో జగ్గయ్యపేట పట్టణంలో చెరువు బజారు, బంగారుపేట నకు చెందిన ముద్ద కొండమ్మ, శ్రీనివాసరావు దంపతుల కుమార్తె తిరుపతమ్మ మొదటి స్థానం గోల్డ్ మెడల్ ను సాధించింది. ఈ సందర్భంగా బుధవారం జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆమెకు మెడల్ వేసి, సర్టిఫికెట్స్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం (తాతయ్య) మాట్లాడుతూ. మన నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచిన వెయిట్ లిఫ్టింగ్ విజేత తిరుపతమ్మకు శుభాకాంక్షలు తెలిపారు. యువత విద్యలోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలన్నారు. అహర్నిశలు కష్టపడి ఆత్మవిశ్వాసంతో సాధించిన ఈ విజయం ప్రతి యువతకు ప్రేరణగా నిలుస్తుంది అని అన్నారు. క్రీడలలో విజయం సాధించడం అంటే కేవలం బలాన్ని మాత్రమే ప్రదర్శించడం కాదు, మనోధైర్యాన్ని, పట్టుదలని, క్రమశిక్షణ చూపించడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనేని రాధాకృష్ణ, మల్లెల కొండయ్య, దేవరశెట్టి నాగరాజు, గాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వైస్ చైర్మన్ శ్రీనివాస్ కు డ్వాక్రా మహిళల శుభాకాంక్షలు



**ఇబ్రహీంపట్నం, జూన్ 18(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీ 27వ డివిజన్ డ్వాక్రా మహిళలు కొత్తగా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన చుట్టుకుదురు శ్రీనివాసరావు మరియు గొల్లపూడి మార్కెట్ డైరెక్టర్ బసవ ఉమామహేశ్వర రావుకు శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ యొక్క సమస్యలను వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు కి వివరించగా ఆ సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు కొరటా శ్రీనివాసరాజు, ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మొహమ్మద్ అఫ్జర్, మూడో డీజిల్ అధ్యక్షులు భయ్యా రామోజీ, గోరేటి చక్రవర్తి, కొరటా నరేష్, విజయ్ మోహన్ మరియు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## యోగా డేకు భారీ బందోబస్తు విశాఖ నగర పోలీస్ కమిషనర్

**విశాఖపట్నం, జూన్ 18(వార్తా ప్రభ ప్రతినిధి)** వరల్డ్ యోగా డే వేడుక కు 5 లక్షలు మంది పాల్గొంటారు. అందుకు తగ్గ ఎర్పాట్లు చేస్తున్నామని విశాఖ నగర పోలీసు కమిషనర్ శంఖ బ్రత బాగ్చి అన్నారు. బుధవారం నుంచి 21 వ తేదీ సాయంత్రం వరకు విశాఖలో ట్రాఫిక్ ఆంక్షలున్నాయి. ఎన్ టి ఆర్ సర్కిల్ నుంచి పార్క్ హోటల్ వరకు బీచ్ రోడ్ వాహనాల రాకపోకలు ఆంక్షలు ఉంటాయి. బీచ్ రోడ్ లో నగర వాసులు అల్టర్నేటివ్ మార్గాలు వినియోగించాలని అన్నారు. పార్క్ హోటల్ నుంచి భీమిలి బీచ్ వరకు వాహన రాకపోకలు ఆంక్షలు ఉంటాయి. వేడుకకు విజయనగరం నుంచి వచ్చే బస్ లు బోయపాలెం వైపు రావాలి. వేడుకకు అల్లూరి జిల్లా నుంచి వచ్చే బస్ లు వేపగుంట వైపు నుంచి రావాలి. 20 మధ్యానం నుంచి 21 రాత్రి వరకు వాహనాల మళ్లింపులుంటాయి. శ్రీకాకుళం నుంచి భారీ వాహనాలు తగరపు వలస- ఆనంద పురం వైపు రాకూడదు. అనకాపల్లి నుంచి ఆనందపురం నుంచి శ్రీకాకుళం వైపు వెళ్ళాలి. సుమారు 9500 మంది పోలీసులు విధులు నిర్వహిస్తారు.

# చదువుకు చేయూత...

## ఇంటర్ విద్యార్థినికి ప్రోత్సాహం... లక్షా 58 వేల నగదు బహుమానం.



**మచిలీపట్నం జూన్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)** చదువుకు చేయూతనిచ్చే కార్యక్రమం బుధవారం ప్రముఖ న్యాయవాది మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ కార్యాలయంలో జరిగింది .ఇంటర్ విద్యార్థిని ని ప్రోత్సహిస్తూ లంకిశెట్టి బాలాజీ ఫ్రెండ్స్ సర్కిల్ ద్వారా 1,58, 000 రూపాయల నగదు అందజేశారు. మచిలీపట్నం లోని భాష్యం హైస్కూల్లో చదివిన చినముత్తేవి శ్రీలక్ష్మి నాగ మృదుల పదవ తరగతిలో 600 మార్కులకు గాను 591 మార్కులు సాధించింది. ప్రస్తుతం మృదుల విజయవాడ చైతన్య కాలేజీలో ఇంటర్మీడియట్ బైపిసి చదువుతుంది . ఇంటర్ మొదటి సంవత్సరంలో 440 మార్కులు గాను 430 మార్కులు సాధించింది. ప్రస్తుతం ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి వచ్చిన ఆమెకు లంకి శెట్టి బాలాజీ ఫ్రెండ్ సర్కిల్ ద్వారా లక్షా 58 వేల రూపాయల నగదును బుధవారం సాయంత్రం అందజేశారు .గత ఏడాది ఇదే విద్యార్థినికి లక్షా 35 వేల రూపాయలు నగదు బహుమతిని బాలాజీ ఫ్రెండ్స్ సర్కిల్ ద్వారా అందచేయడం జరిగింది .ఈ సందర్భంగా న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ డాక్టర్ కావాలనే లక్ష్యంతో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని మృదుల ఆశయం చాలా గొప్పదన్నారు .డాక్టర్ గా ఆర్మీలో సేవలందించాలనే ఆమె ఆశయం ఆదర్శనీయమన్నారు. ఆమె చదువుకు పేదరికం ఆటంకం కాకూడదనే ఉద్దేశంతో తమ సర్కిల్ ద్వారా ఈ ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామన్నారు. రెండేళ్లుగా ఈ సహాయాన్ని అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇందుకు సహకరించిన దాతలకు బాలాజీ ధన్యవాదాలు తెలిపారు .ముఖ్యంగా రిటైర్డ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శాయన సుశీలరావు తన తల్లిదండ్రుల మీద ఏర్పాటు చేసిన సేవా సమితి ద్వారా విద్యార్థులకు చేస్తున్న సహాయం వెలకట్టలేనిదన్నారు. అదే స్ఫూర్తితో ఈ విద్యార్థికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన సుశీలరావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం లంకిశెట్టి బాలాజీ ఫ్రెండ్స్ సర్కిల్ ద్వారా మృదులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాయన సుశీలరావు, ఎస్ బి ఐ రిటైర్డ్ ఏ.జీ. ఎల్.ఎస్.ఎస్ వి. డి హనుమంతరావు, ఎల్.సాయిబాబు ,సిహెచ్ ఆదినారాయణ ,విద్యార్థిని తండ్రి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండానే చేసినట్లు ప్రచారాన్ని ప్రజలు ప్రశ్నించండి

### గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి పిలుపు



**గన్నవరం, జూన్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి పార్టీలు ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ఇచ్చిన తల్లికి వందనం హామీని నెరవేర్చుచున్నట్లు ఇచ్చిన ప్రకటన లోపభూయిష్టంగాను, ప్రజలను మోసం చేసేది గాను ఉన్నది కాబట్టి ఈ ప్రచారాన్ని ప్రజలు ప్రశ్నించండని గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి ప్రజలకు పిలుపు నిచ్చారు. కుటుంబంలోని ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి ఏ విధమైన మినహాయింపులు లేకుండా 15000/- రూపాయలు ఒక్కొక్కరికి ఇస్తామని వాగ్దానం చేసి తీరా అమలులోకి వచ్చేవరకు 13వేల రూపాయలను మాత్రమే ఇవ్వటం దగా చేయడం తప్ప మరేమీ కాదన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం మినహాయించినట్లు మేము ఆ తప్పు చేయమని అని విమర్శించిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇప్పుడు అదే మినహాయింపును కొనసాగించడం అంటే ఇది మోసం కదా...?దీనిని ప్రజలు ఖండించాలన్నారు అంతేగాక తల్లికి వందనం అమలుకు ఇప్పుడు అనేక కండిషన్లు పెట్టారన్నారు. ఎన్నికలలో అలాంటివి ఏమి చెప్పకుండా స్కూల్ కి వెళ్లే ప్రతి ఒక్క విద్యార్థిని - విద్యార్థికి దీనిని అమలు చేస్తాము అన్నారు. ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రతి విద్యార్థిని - విద్యార్థికి 15000/- రూపాయలు ఎందుకు అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలోని ప్రతి రైతుకు 20/-వేల రూపాయలు ప్రతి సంవత్సరం అందిస్తామని చేసిన వాగ్దానం ఇప్పుడు అమలులోకి వచ్చేసరికి 14000/-రూ మాత్రమే ఇస్తామనటం,కేంద్ర ప్రభుత్వం మూడు విడతలుగా ఇచ్చే 6000/- రూపాయలతో కలిపి 20,000/-రూ అని ఇప్పుడు అనటం మోసపూరితం కదా? అన్నారు. నిరుద్యోగులకు నెలకు 3,000/-రూపాయలు ఇస్తామన్న వాగ్దానాన్ని ఏమి చేసారు అని గుర్తుచేస్తున్నామన్నారు..గత సంవత్సరం నెలకు 3,000/- రూపాయల చొప్పున 36,000/-రూపాయిలతో పాటు ప్రస్తుత సంవత్సరం నెలకు 3000/-రూ " చొప్పున వెంటనే ప్రతి నిరుద్యోగికి చెల్లించాలన్నారు. వాలంటీర్లకు ఎన్నికల సమయంలో వాగ్దానం మేరకు వాలంటీర్వ్యవస్థనుకొనసాగించటంతో పాటు ప్రతి వాలంటీర్ కు బకాయి పడిన 12 నెలలు వేతనాన్ని 12 నెలలకు 1,20,000 తో పాటు ఇకనుండి నెలకు పదివేల రూపాయల చొప్పున మీరు వాగ్దానం చేసిన మేరకు ఎప్పుడు చెల్లిస్తారు. అలాగే ఆశా వర్కర్లకు, అంగన్వాడి హెల్పర్లకు - టీచర్లకు మీరు చేసిన వాగ్దానం మేరకు పెంచుతామన్నా వేతనాలు ఎప్పుడు అమలు చేస్తారాన్నారు. మహిళలకు సంబంధించి మరో ముఖ్యమైన పథకం 18 సంవత్సరాల నుండి 59సంవత్సరాల మధ్యన వయసు ఉన్న ప్రతి మహిళకు నెలకు 1500/-రూ " చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు ఇస్తాను అన్న మహిళనిధి పథకం ఇంతవరకు అమలుకు నోచుకోలేదన్నారు. ఇది కూడా సూపర్ సిక్స్ లో భాగమేనా.. కాదా? అని ప్రశ్నించారు. ఇన్ని హామీలు ఒక సంవత్సరం ఎగ్గొట్టటమే గాక అమలు జరుపుతున్న పథకాలు కూడా అత్యంత లోప భూయిష్టంగా ఉన్న ఈ స్థితిలో ప్రశ్నించేవారి నాలుక కత్తిరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేయమని చెప్పారు. మేము అడిగిన దానికి కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలి. చెప్పని పక్షంలో ఎవరి నాలుక కత్తిరించాలో ప్రజలకు తెలుసు అన్నారు. అంతేకాదు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ఏమైందో కాగడా పెట్టి వెతికిన కనిపించడం లేదన్నారు. ప్రచార హొరుతో ఊదరగొట్టడం అంటే ప్రజలను మోసం చేయడం తప్ప మరేమీ కాదనీ,.రెడ్ బుక్ రాజ్యాంగం ఈ సంవత్సరకాలంలో నూటికి రెండు వందలు శాతం అమలుచేశారన్నారు. దానికి సంబరాలు చేసుకోమని ఎద్దేవుగా ప్రజలు అంటున్నారు అని తెలిపారు. ఇప్పటికైనా చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## వసతి గృహంలో "మయూరి శ్యాం" చే అన్నదాన కార్యక్రమం



**.గూడూరు, జూన్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)** గూడూరు లో బుధవారం న శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) దాతృతముతో గుడూరు పట్టణం గమళ్ళపాలెంలో ఉన్న ఓం సాయి రాం వసతి గృహం లోని 35 మంది నిరాశ్రయలకు నెలలో ఒక రోజు క్రమం తప్పకుండా జరిగే అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ మీరందరూ వృద్ధులు కనుక మీ మనసులను ప్రశాంతంగా ఉంచుకొని, ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని మీ జీవితాన్ని ఆనందంగా గడపాలని, అదేవిధంగా నేను చేయు ఈ సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్మడు ఆశీస్సులు , నా తల్లిదండ్రులు కీర్తిశేషులు బండి కృష్ణయ్య , బండి వనమ్మ ల దీవెనలుతో పాటు మయూరి స్వీట్స్ %ఽ% బేకరీ మరియు వనజాకృష్ణ కళ్యాణమండపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతున్నదని మయూరి శ్యామ్ యాదవ్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మయూరి శ్యామ్ యాదవ్ మరియు కేర్ టేకర్ కళ్యాణి పాల్గొన్నారు

## యోగా సాధనలో కొండపల్లి మున్సిపల్ కార్మికులు



**ఇబ్రహీంపట్నం, జూన్ 18(వార్తా ప్రభ ప్రతినిధి):**మండల పరిధిలోని గుంటుపల్లి డాన్ బాస్కో పాఠశాలలో గత మూడు రోజులుగా యోగ సాధన కార్యక్రమం జరుగుతున్న సంగతి విధితమే. ఈ కార్యక్రమంలో మేము సైతం ఆరోగ్య పరిరక్షణకు ముందు ఉంటామంటూ కొండపల్లి మున్సిపల్ కార్మికులు పాల్గొంటున్నారు. వివిధ ఆసనాలను సాధన చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. యోగ సాధనంతో మానసిక శారీరక ఆరోగ్యం లభిస్తుందని,ప్రతినిత్యం పరిసరాలు శుభ్రం చేస్తూ అందరి ఆరోగ్యాన్ని కాపాడే మున్సిపల్ కార్మికులు ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యమని వారికి యోగా సాధన ఎంతో ఉపయోగపడుతుందని నిర్వాహకులు అన్నారు.

## కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో వైఫల్యాలను ఎండగడుతూ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ముద్రించిన పుస్తక ఆవిష్కరణ

### వైసిపి పశ్చిమ క్లస్టర్ అధ్యక్షులు కేసరి కృష్ణా రెడ్డి, కార్పొరేటర్ లు, క్లస్టర్ నేతలు మీదుగా



**విజయవాడ పశ్చిమ జూన్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో వైఫల్యాలను ఎండగడుతూ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ రూపొందించిన పుస్తకాన్ని రాష్ట్ర వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు, మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు బుధవారం పశ్చిమలోని 40, 41, 42, 43, 45 డివిజన్ ల క్లస్టర్ అధ్యక్షుడు కేసరి కృష్ణారెడ్డి ఊర్మిళ నగర్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఆయా డివిజన్ల కార్పొరేటర్ లు, నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ కార్పొరేటర్లు యరడ్ల ఆంజనేయ రెడ్డి, ఇర్ఫాన్, , బాపతి కోటిరెడ్డి, నాయకులు దొడ్డ రాజశేఖర్ రెడ్డి , పోతిరెడ్డి సుబ్బారెడ్డి , శరగడ శంకర్ రెడ్డి, కంది శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కార్యాలయంలో వినికిడి యంత్రం అందజేత



**విజయవాడ పశ్చిమ జూన్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**టీడీపీ కార్యకర్త అయిన ఇల్లూరి ప్రభాకర్ (56 )కు బుధవారం భవానిపురం లోని ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి వినికిడి యంత్రాన్ని అందజేశారు. కూలి పని చేసే ప్రభాకర్ కొద్ది నెలలుగా వినికిడి సమస్యతో బాధపడుతున్నాడని అతని ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమేనని తనకు వినికిడి యంత్రాన్ని అందజేయాలని టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కు తెలపగా ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన వినికిడి యంత్రాన్ని అందజేశారు.. చేయూతనందించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నేతలు తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు ఆషా, ఏలూరి సాయి శరత్, బ్రహ్మారెడ్డీ, కే హెన్రీ,కొల్లి దుర్గారావు, జయంత్ తదితరులు పాల్గొన్నారు...

## యోగా వలన శారీరక దృఢత్వం మరియు మానసిక ప్రయోజనాలు - తన్నీరు సుధారాణి



**జగ్గయ్యపేట జూన్ 18 (వార్తప్రభ)**అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకొని బుధవారం విజ్ఞాన్ విద్యాసంస్థలలో గిన్నీస్ రికార్డ్ విజేత, యోగా శిరోమణి శిరిపిరెడ్డి లీలావతి, స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగా శిక్షణ తరగతులు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగ అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదు. ఇది శారీరక, మానసిక, మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించే ఒక ప్రాచీన భారతీయ సాధన. యోగ అనే పదం సంస్కృత ధాతువు యుజ్ నుండి వచ్చింది, దీని అర్థం కలయిక లేదా ఐక్యత అని అన్నారు. జీవాత్మను పరమాత్మతో అనుసంధానించడమే యోగ అంతిమ లక్ష్యంమని.పతంజలి యోగసూత్రాల ప్రకారం, యోగం అంటే చిత్త వృత్తి నిరోధం, అంటే మనస్సు యొక్క ఆలోచనలను, చంచలత్వాన్ని నియంత్రించడం. యోగలో ఆసనాలు (శారీరక భంగిమలు), ప్రాణాయామం (శ్వాస నియంత్రణ), ధ్యానం వంటివి ఉంటాయి అన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కొరడా గెలిపించిన చంద్రుగొండ పోలీసులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)** చంద్రుగొండ. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కొరడా గెలిపించిన చంద్రుగొండ పోలీసులు బెండాలపాడు గ్రామ శివారులో ఐదుగురు వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా విత్తనాలు అమ్ముతున్నారని తెలిసి ఏఈఓ గడ్డిగోపుల వినయ్ తన సిబ్బందితో అక్కడికి వెళ్లి చూడగా ఐదుగురు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా మిర్చి విత్తనాలను మరియు పత్తి విత్తనాలను అమ్ముతున్నారనే సమాచారంతో అనుమతి పత్రాలు లేకుండా సుమారు 1025 మిర్చి విత్తన ప్యాకెట్లు మరియు 105 పత్తి విత్తన ప్యాకెట్లు అమ్ముతున్నారని పోలీసులకు సమాచారం అందించి వారిపై ఫిర్యాదు చేయగా.వీటి విలువ సుమారు 12,73,250/- రూపాయలు ఉంటుందని తెలిపారు పట్టుబడిన వ్యక్తుల వివరాలు : భూ శివ నాయక్ తండ్రి పేరు:కూన కొమ్ముగూడెం గ్రామం, జూలూరుపాడు మండలం బానోత్ సాయి దుర్గాప్రసాద్ తండ్రి పేరు : మంచ్య,రుక్లతండా సుజాతనగర్ మండలం భూక్యా యోగి నంద తండ్రి పేరు:వీరులాల్,సీతంపేట బంజర,సుజాతనగర్ మండలం కారం అన్వేష్ తండ్రి పేరు:సత్యనారాయణ,బెండాపాడు గ్రామం,చంద్రుగొండ మండలం ఎన్నిక వీరభద్రం,తండ్రి పేరు :పాపయ్య,బెండాలపాడు గ్రామం,చంద్రుగొండ మండలం. వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు

# అప్పుడు సార్.. ఇప్పుడు కుబేర



: కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, టాలీవుడ్ కింగ్ నాగార్జున కలయికలో సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వస్తున్న సినిమా కుబేర. జూన్ 20న కుబేర రిలీజ్ కానుంది. అంటే మరో రెండ్రోజుల్లో కుబేర థియేటర్లలోకి వచ్చేస్తుంది. రిలీజ్ దగ్గర పడుతున్న కొద్దీ కుబేరపై క్రమేపీ అంచనాలు పెరుగుతున్నాయి. రీసెంట్ గా రిలీజైన ట్రైలర్ కుబేరపై అంచనాలను ఇంకాస్త పెంచింది. శేఖర్ కమ్ముల తన రూట్ ను మార్చి సీరియస్ జానర్ లో కుబేరను తెరకెక్కించాడని ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. బుకింగ్స్ ఆల్రెడీ మొదలవగా, కుబేర సినిమా తమిళ వెర్షన్ కంటే తెలుగు వెర్షన్ బుకింగ్సే ఎక్కువగా ఉండటం విశేషం. హైదరాబాద్ లోని కొన్ని మల్టీప్లెక్సుల్లోని షోలు ఆల్మోస్ట్ హౌస్‌ఫుల్స్ అవుతున్నాయి. అయితే కుబేర తమిళ వెర్షన్ కంటే తెలుగు వెర్షన్‌కే ఎక్కువ బుకింగ్స్ అవడానికి కారణాలు చాలానే ఉన్నాయి. అందులో మొదటిది తెలుగు ఆడియన్స్ ఏ హీరో సినిమానైనా ఎంకరేజ్ చేయడంతో పాటూ, క్యాస్టింగ్ కూడా ఓ కారణం. అయితే తమిళులు మాత్రం కుబేర ను తెలుగు మూవీ అనే అనుకుంటున్నారు. కుబేర సినిమాను బై లింగువల్ గా తెరకెక్కించినప్పటికీ ధనుష్ మినహా క్యాస్టింగ్, టెక్నీషియన్లు అంతా టాలీవుడ్ కు చెందిన వారే కావడం మరియు ట్రైలర్ కూడా తెలుగు నేటివిటీకి తగ్గట్టే ఉందని తమిళ ఆడియన్స్ ఫీలవుతున్నారు. అందుకే కుబేర తెలుగు బుకింగ్స్ కంటే తమిళ బుకింగ్స్ స్లో గా ఉన్నాయి. గతంలో వెంకీ అట్లూరి- ధనుష్ కలయికలో వచ్చిన సార్ సినిమా విషయంలో కూడా అదే జరిగింది. సార్ టాలీవుడ్ లో సూపర్ హిట్ గా నిలవగా అక్కడ మాత్రం హిట్ తో సరిపెట్టుకుంది. ఇప్పుడు కుబేరకు కూడా అదే పరిస్థితి ఎదురవొచ్చంటున్నారు. మరి రిలీజయ్యాక పరిస్థితులేమైనా మారతాయేమో చూడాలి.

# శ్రీరామరాజ్యం తర్వాత చిరు-అనిల్ మూవీ కోసం..!



మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో రూపొందుతున్న సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. 2026 సంక్రాంతికి ఈ సినిమా రావడం కన్ఫర్మ్. ఇప్పటికే షూటింగ్ చకచక జరుగుతోంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా లేడీ సూపర్ స్టార్ నయనతార నటిస్తున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం సినిమా షూటింగ్‌లో చిరంజీవితో పాటు నయనతార కూడా పాల్గొంటుంది. ప్రస్తుతం ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీలోని అందమైన లొకేషన్స్ లో చిరంజీవి, నయనతార కాంబో సీన్స్ షూటింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ దాదాపు వారం రోజుల పాటు చిత్రీకరణ జరుపుతారు. ఆ తర్వాత తిరిగి హైదరాబాద్ చేరుకుని ఒక చిన్న షెడ్యూల్‌ను ప్లాన్ చేస్తున్నారు.ఒక వైపు షూటింగ్ చేస్తూనే మరో వైపు ప్రమోషన్ కోసం కొన్ని షార్ట్ వీడియోలు, స్కిట్స్ వంటివి దర్శకుడు అనిల్ రావిపూడి షూట్ చేస్తూ ఉన్నాడు. వాటిని విడుదల సమయంలో వదలడం అనిల్ రావిపూడికి అలవాటు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు అలా చేయడం వల్లే మంచి రీచ్ దక్కింది. సినిమా బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచిన విషయం తెల్సిందే. సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు ఏమాత్రం తగ్గకుండా కంటెంట్ పరంగా, పబ్లిసిటీ పరంగా అనిల్ రావిపూడి చాలా అగ్రెసివ్‌గా వ్యవహరించే అవకాశాలు ఉన్నాయి. చిరంజీవిని ప్రమోషన్స్ కోసం ఫుల్‌గా వాడే అవకాశాలు ఉన్నాయి. అయితే నయనతార ఈ సినిమా ప్రమోషన్స్‌కి హాజరు అయ్యేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.నయనతార తన సొంత బ్యానర్‌లో రూపొందిన తన సినిమాలకు సైతం ప్రమోషన్స్‌కి హాజరు కాదు. అప్పట్లో బాలకృష్ణ హీరోగా నటించిన శ్రీరామ రాజ్యం సినిమా ప్రమోషన్స్‌కి నయనతార హాజరు అయింది. ఆడియో విడుదల కార్యక్రమం, 50 రోజుల వేడుక తో పాటు పలు కార్యక్రమాల్లో నయనతార పాల్గొన్న విషయం తెల్సిందే. ఆ తర్వాత ఒకటి రెండు సినిమాల ప్రమోషన్స్ లో అలా మీడియా ముందుకు వచ్చింది కానీ పూర్తి స్థాయిలో ప్రమోషన్ కార్యక్రమాలకు హాజరు కాలేదు. కేవలం టాలీవుడ్ సినిమాల ప్రమోషన్స్‌కు మాత్రమే కాకుండా కోలీవుడ్ సినిమాల ప్రమోషన్స్ కి కూడా నయనతార హాజరు కావడం అరుదుగా జరుగుతుంది. ఇప్పుడు మెగా మూవీ ప్రమోషన్ కార్యక్రమాలకు హాజరు అయ్యేందుకు నయనతార ఓకే చెప్పిందట.దర్శకుడు అనిల్ రావిపూడి మొదట కథ చెప్పే సమయంలోనే మొత్తం విషయాలను క్లీయర్‌గా చెప్పాడట. సినిమా ప్రమోషన్ కార్యక్రమాల గురించి ఆయన వివరించాడు. అందుకు తగ్గట్లుగానే పారితోషికం అధికంగా ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం అందుతోంది. సాధారణ పారితోషికం కంటే ఎక్కువ ఇచ్చేందుకు మేకర్స్ ఓకే చెప్పడంతో నయనతార ప్రమోషన్స్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని సమాచారం అందుతోంది. సినిమా విడుదల సమయంలో కనీసం వారం రోజుల పాటు హైదరాబాద్‌లో ఉండి నయనతార సినిమా ప్రమోషన్ కార్యక్రమాలకు హాజరు అయ్యే అవకాశాలు ఉన్నాయని సమాచారం అందుతోంది. నయనతార సినిమా ప్రమోషన్స్‌కి హాజరు అయితే కచ్చితంగా మంచి ఫలితం దక్కవచ్చు.

# జవహార్ నగర్ పేదల ఇండ్ల విషయంలో ప్రభుత్వం మరియు అధికారులు మానవతా దృక్పథంతో మెలగాలి..

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పేదల ఇల్లు కూల్చివేతలకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం,



**జవహార్ నగర్, జూన్ 17:(వార్తా ప్రభ)**జవహార్ నగర్ లో దాదాపు 35 సంవత్సరాల క్రితం కూలి నాలి చేసుకుని జీవనం కొనసాగించే నిరు పేదలు ప్రభుత్వ స్థలంలో పూరి గుడిసెలు నిర్మించుకొని నివసిస్తున్న క్రమంలో అప్పుడు కూడా ప్రభుత్వ అధికారులు ఇబ్బందులు పెడితే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం పేదలకు అండగా ఉండి జవహార్ నగర్ లోని వివిధ బస్తీలను కాపాడి నిలబెట్టడం జరిగింది. గత కొద్ది రోజులుగా రెవెన్యూ అధికారులు వివిధ కారణాలతో పేదల ఇళ్లపై నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తూ కూల్చివేతలకు పాల్పడడం బాధాకరం.జవహార్ నగర్ ప్రత్యేక గ్రామ పంచాయతీగా 20 సంవత్సరాలు, ఆ తరువాత 5 సంవత్సరాలకు పైగా మున్సిపల్ కార్పొరేషన్ గా ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇంటి టాక్స్ లు, కరెంటు బిల్లులు, నీటి బిల్లులు కడుతూ నివసిస్తున్నారు.దాదాపు 100కు పైగా బస్తీలుగా ఏర్పడి దాదాపు 3 లక్షల వరకు జనాభా ఉన్న జవహార్ నగర్ లోని ప్రజలు ఇంకా అభద్రతభావం లోనే ఉన్నారు.ఇప్పటికైనా ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇస్తూ శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని మరియు అధికారులను జవహార్ నగర్ ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలకు అండగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జవహార్ నగర్ బిజెపి అధ్యక్షులు కమల్, మరియు వివిధ మోర్చాలలో వివిధ స్థాయిల్లో బాధ్యతలు కలిగిన నాయకులు మహేందర్ యాదవ్, సంతోష్ గుప్తా, దొంతమల్ల రాంబాబు, రంగుల శంకర్ నేత, ముత్యం సుజాత, మరాటి బాబు,అశోక్ గౌడ్, వేపుల సన్నీ, ముచ్చర్ల యాదగిరి, మహేష్ గౌడ్, శ్రావణ్ కుమార్ పటేల్, గంప రాజశేఖర్, గొల్లెన శేఖర్, ఓరుగంటి లత, లక్ష్మి రెడ్డి, రాజు నాయక్, రాహుల్ సింగ్, రామకృష్ణ, శివ శంకర్, పుల్లూరి అనిల్, మచ్చ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ వారసత్వ, సాంస్కృతిక సంపద యోగా

- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రంలో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025 వేడుకల్లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్
- రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం




**విజయవాడ :జూన్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)** భారతీయుల వారసత్వ, సాంస్కృతిక సంపదైన యోగాను నేడు యావత్ ప్రపంచం అనుసరిస్తోందని, తద్వారా సమగ్రమైన, ప్రశాంతమైన, సంతృప్తికరమైన జీవనశైలి వైపు పయనించే అవకాశం ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారంఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు-2025 కార్యక్రమానికి మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 520 మంది పోటీల్లో పాల్గొనగా విజేతలుగా ఎంపికైన 193 మందికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగాన్ని, విజేతలను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో యోగా సాధన భాగం కావాలని సూచించారు. భారతదేశ వారసత్వ, సాంస్కృతిక సంపద యోగా అని తెలుపుతూ ఇటీవల తాను బెర్లిన్ కు పర్యాటక పర్యటనకు వెళ్లినప్పుడు అక్కడి ఇన్వెస్టర్లను ఆకర్షించే క్రమంలో ఏపీకి ఉన్న ప్రత్యేకతను వారు గుర్తించి సంబంధిత అంశంపై తనతో చర్చించారని తెలిపారు. 974 కి.మీల సుదీర్ఘ సముద్రతీరం ఉన్న ఆంధ్రప్రదేశ్ లో యోగా, వెల్ నెస్ సెంటర్లు వృద్ధి చేయాలని యూరోపియన్లు తనకు సూచించినట్లు మంత్రి వివరించారు. యోగాకు ప్రపంచస్థాయిలో ప్రత్యేక స్థానముందన్నారు. భవిష్యత్తు బాగుండాలంటే యోగాను జీవితంలో అంతర్భాగం చేసుకోవాలని సూచించారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించి అన్ని రంగాల్లో ఎదిగేందుకు దోహదపడుతుందన్నారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలి నుండి రక్షణ పొందేందుకు, ఆరోగ్యమయ జీవితానికి యోగా మంచి సాధనమన్నారు. తాము చేపడుతున్న కార్యక్రమాల ద్వారా ప్రజలు యోగా సాధనను జీవితాంతం ఆచరించేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని చరిత్రలో నిలిచిపోయేలా యోగాంధ్ర-2025 ను రాష్ట్రప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తోందన్నారు.కార్యక్రమంలో వైద్యశాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డా. ఎ.సిరి, ఆయుష్ డైరెక్టర్ దినేష్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, ఇతర జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

# జవహార్ నగర్ లో కూలగొట్టిన పేదల ఇళ్లను పరిశీలించిన ఎంపీ ఈటల రాజేందర్.





**జవహార్ నగర్, జూన్ 18:(వార్తా ప్రభ)**జవహార్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం రోజున పేద ప్రజల ఇల్ల నిర్మాణాల కూల్చి వేతలపై ఎంపీ ఈటెల రాజేందర్ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బాలాజీ నగర్, జవహార్ నగర్ 50 ఏళ్ల క్రితం పొట్ట చేత పట్టుకొని వచ్చిన వారికి ఆశ్రయం కల్పించాయి. కడు బీదరికంలో ఉన్నవారు అప్పుడు కట్టుకున్న ఇళ్లను ఇప్పుడు కూలగొడుతున్నారు. అరుంధతి నగర్ ఇల్లు కూలగొడుతున్నప్పుడు పిచ్చి వేషాలు వేయవద్దని చెప్పాము. రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చిన తర్వాత పేదల ఇళ్లకు భద్రత లేదు..జీవితాలకు గ్యారెంటీ లేదు. ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. 24 ఏళ్ల నుండి ఉంటున్నారు. ఆమె పక్షవాతంతో బాధపడుతుంది ఈమె ఇల్లు కూలగొట్టడానికి బుద్ధి జ్ఞానం ఉండాలి. ఉన్న సామానుమంతా ఇంట్లోనే పెట్టి కూలి కొట్టారు. నేను కలెక్టర్ కి చాలా సార్లు చెప్పాను మీ అధికారులకు మీకు సమన్వయం లేదు. మీ వాళ్ళు సోయిలేకుంట వ్యవహరిస్తున్నారు. ఈమెకి పక్కన ఉన్నవాళ్ళు వంద రెండొందలు ఇచ్చి బువ్వ పెడుతున్నారు.భూ కబ్జా దారుల మీద చర్యలు తీసుకునే దమ్ము లేదు.. కానీ 30, 40 గజాలలో ఇల్లు కట్టుకుంటున్న 30ఏళ్లుగా ఉంటున్న వారి ఇల్లు కూలగొట్టడం మూర?త్వం.జాగ్రత్తగా ఉండండి.అబ్బ జాగీర్ అనుకోకండి. జవహార్ నగర్ బాలాజీ నగర్ ఆనాడు మాజీ సైనికుల భూమి. ఈ భూమి మీద ప్రభుత్వానికి అధికారం కూడా లేదు.ప్రభుత్వం డబ్బులు ఇచ్చిన వారికి, భూమాఫియా దారులకు అండగా ఉంటుంది. పేదలకు ఇల్లు కూలగొడుతున్నారు. నేను 25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను ల్యాండ్ మాఫియా మీద ఉక్కు పాదంతో తొక్కి వేయాలని కోరుతున్నాను. ఏ నాయకుడైన చర్యలు తీసుకోవాలి. 30 గజాల్లో ఇల్లు కట్టుకునే వాళ్ళు పేదవాళ్లా ? ధనికులా ? బుద్ధి ఉండాలి కదా. ఫామోజులు కట్టుకోవడం లేదు అమ్ముకోవడం లేదు రెక్కాడితే కానీ డొక్కాడదు వీళ్ల మీదనా మీ ప్రతాపం. పేద ప్రజలను మోసం చేస్తూ వారికి ప్రభుత్వ స్థలాలను అండగట్టి కోట్లకు పడగలెత్తిన భూ బకాసురులను ఉందే కట్టడి ఎందుకు చేయరు...? ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, బాధితులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాపట్ల ప్రసాద్ కీ ఘనంగా నివాళి అర్పించిన వై.ఎస్.ఆర్. నేత మనోహర్



**పెనుగంచిప్రోలు, జూన్ 18( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండలం లోని తోటచర్ల గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పాపట్ల ప్రసాద్ గత కొంతకాలంగా అనారోగ్యంతోబాధపడుతూ బుధవారం మరణించారు. విషయం తెలుసుకున్న జగ్గయ్యపేట పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్ స్థానిక నాయకులతో కలిసి వారి నివాసానికి వెళ్లి భౌతికాయాన్ని సందర్శించి, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారితో పాటు ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి శీలం మంగారావు,జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్,రుంజా నాగేశ్వరరావు,గడ్డిపతి రాజేష్,మరియు గ్రామ నాయకులు ఉప సర్పంచ్ కాకాని వెంకటకృష్ణ, పాపట్ల మసలయ్య, తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు.

# టిజిఎస్పి అధ్వర్యంలో ఉచితంగా విద్యా సామగ్రి, వాటర్ ప్యూరిఫైయర్ పంపిణీ



**వేములవాడ, జూన్ 18( వార్త ప్రభ)** తెలంగాణ రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం పరిధిలోని సర్దాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 17వ బెటాలియన్ తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ ఆధ్వర్యంలో ఉచితంగా విద్యా సామగ్రి, వాటర్ ప్యూరిఫైయర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం బెట్టాలియన్ కమాండెంట్ ఎఎమ్ఐ సురేష్ ఆధ్వర్యంలో బుధవారం సర్దాపూర్ గ్రామ పాఠశాలలో నిర్వహించారు. పోలీస్ కానిస్టేబుల్ రామ్-అంజలి దంపతుల కుమార్తె లక్ష్మి వర్ణిక పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణి చేశారు.అనంతరం బేటాలియన్ పోలీసు సిబ్బంది పిల్లలకు నోట్ పుస్తకాలు, ఎగ్జామ్ ప్యాడ్‌లు, వాటర్ బాటిల్, ఇతర స్టేషనరీ వస్తువులు పంపిణీ చేశారు. అదే విధంగా బెట్టాలియన్ పోలీస్ క్రికెట్ టీం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో వాటర్ ప్యూరిఫైయర్ అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమాండెంట్ ఎం.ఐ. సురేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఈ గ్రామాభివృద్ధికి కూడా తమ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. మొదటి విడతలో భాగంగాసర్దాపూర్ ప్రభుత్వ పాఠశాలను ఆదర్శంగా ఎంచుకొని, పాఠశాలకు పెయింటింగ్ వేయడం, మెరుగైన విద్యకు తోడ్పడటం, మంచి తాగునీటిని అందించడం వంటి పనులకు ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. పోలీస్ క్రికెట్ టీమ్ నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించడానికి, వారి ఆరోగ్యాన్ని పెంపొందించడానికి మంచి తాగునీరు అందించడానికి కృషి చేస్తుందని కమాండెంట్ అన్నారు. ఈ గ్రామానికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తమ వంతు సాయం అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ జే. రాందాస్, పాఠశాల ఎంఈఓ దూస రఘుపతి, ఏ ఏ పీసీ చైర్మన్ లక్ష్మి, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ బి. స్వాతి, పోలీస్ ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, 17వ బెటాలియన్ పోలీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

*-ఎమ్మెల్యే సంజయ్ కుమార్*
*-అట్టహాసంగా జగిత్యాల టీడబ్ల్యూజేఎఫ్ మహాసభ*

**జగిత్యాల, జూన్ 18( వార్త ప్రభ) :**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి మేరకు జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండాలని, సమస్యల పరిష్కారానికి సమిష్టిగా ప్రయత్నం చేయాలని అన్నారు. బుధవారం జగిత్యాలలోని దేవిశ్రీ గార్డెన్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జగిత్యాల జిల్లా తృతీయ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు సంజయ్ కుమార్ మాట్లాడుతూ...జర్నలిస్టుల సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న మాట వాస్తవమేనని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు.జర్నలిస్టులలో ఐక్యత లోపం ఉందని, ఐఎంఏ లాగా జర్నలిస్టుల అసోసియేషన్ ఏర్పడాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.జగిత్యాలలో జర్నలిస్టులకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని, సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు. జడ్పీ మాజీ ఛైర్మన్ దావా వసంత సురేష్, మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ...ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు అండగా ఉండాలన్నారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అంతకు ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రారంభోపన్యాసం చేస్తూ...రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి ఏ మాత్రం బాగా లేదని, ఇటు యాజమాన్యాలు, అటు ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినా జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదని, తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని మామిడి సోమయ్య కోరారు.

## చేవెంద్రలో వీర జవాన్ విగ్రహం ఏర్పాటు



**పెడన,జూన్ 18 (వార్తాప్రభ) :** లద్దాఖ్ ఆర్మీ విన్యాసాల్లో జరిగిన ప్రమాదంలో ఏపీ జవాన్ వీరమరణం చెంది సంవత్సరం అయిన సందర్భంగా పెడన మండలం చేవెంద్రకు చెందిన సాదరబోయిన నాగరాజు కు గ్రామంలో విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ విగ్రహంను ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు బ్రిగేడర్ వెంకట్ రెడ్డి డైరెక్టర్ సైనిక వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు విగ్రహావిష్కరణ చేశారు. ఆర్మీ జవాన్ వీర మరణం పొందిన సాదరపోయిన నాగరాజుకు జోహార్ నాగరాజ్ జోహార్ నాగరాజు అంటూ నినాదాలు చేసారు. వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ మాట్లాడుతూ సైనికుని విగ్రహం ప్రారంభోత్సవం నిమిత్తం నన్ను ఆహ్వానించి నందుకు ఎంతో గర్వకారణంగా ఉందని సాదరబోయిన నాగరాజు తమ్ముడు సాదరబోయిన శివ కూడా ఆర్మీలో ఉండటం గర్వ కారణం అని కొనియాడారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం పరంగా వీర జవాన్ కు రావలసినటువంటి రాయితీలు వర్తింప చేస్తామని అన్నారు. బ్రిగేడర్ వెంకట్రెడ్డి సైనిక వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ మాజీ సైనికునికి కేంద్ర ప్రభుత్వ పరంగా రావాల్సినటువంటి సైనికులకు వచ్చే అన్ని పథకాలు ఇప్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ కెప్టెన్ సత్య ప్రసాద్ జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి లెఫ్టినెంట్ కమాండర్ కల్యాణ వీణ ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మండల టీడీపీ అధ్యక్షులు శలపాటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్, పెడన నియోజకవర్గ జనసేన ఇంచార్జి పంచకర్ల సురేష్ గ్రామ పార్టీ నాయకులు అంకెం పమిడేశ్వరరావు, మండల నాయకులు కార్యకర్తలు గ్రామ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దమ్మున్న నేత చంద్రబాబు నాయుడు.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





**గుడివాడ,జూన్ 18 (వార్తాప్రభ) :** దమ్మున్న నేత చంద్రబాబు నాయుడుని వైకాపా నేతలు సంక్షేమ పథకాలు అమలు చేయలేదని విమర్శిస్తున్న తల్లికి వందనం ప్రతి బిడ్డకు అమలు చేసి సత్తా చాటిన నేత చంద్రబాబు నాయుడని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు. స్థానిక ఏలూరు రోడ్‌లోని ప్రజా వేదికలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ఊరికి పోయేలా చేసిన జగన్ పేద విద్యార్థుల భవిత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి బిడ్డకు నగదు ఇస్తే ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. అమ్మ ఒడి పేరుతో కేవలం ఇంట్లో ఒక్క బిడ్డకు మాత్రమే నగదు ఇచ్చిన జగన్ చంద్రన్న ప్రతి బిడ్డకు ఇవ్వడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ పేరుతో ప్రకటించిన ప్రతి పథకాన్ని అమలు చేస్తారని వెనుదిరిగే ప్రసక్తే లేదన్నారు పెన్షన్ ఇప్పటికే పెంచారని త్వరలో రైతు భరోసా, స్త్రీలకు ఆగస్టు 15 కు ఉచిత బస్సు, ఇస్తారని తెలిపారు. జగన్ బటన్ నొక్కితే కొందరికి మాత్రమే లబ్ధి చేకూరేదని కానీ చంద్రబాబు బటన్ నొక్కితే ప్రతి బిడ్డకు తల్లికి వందనం పడుతుందని స్పష్టం చేశారు. నియోజకవర్గం పరిశీలకురాలు ఎలగాల నూకానమ్మ యాదవ్ మాట్లాడుతూ దూర దృష్టి గల నేత అని పేదల బిడ్డలందరూ చదువుకోవాలని ఓ ఇంట్లో 12 మంది బిడ్డలు ఉన్న వారందరికీ తల్లికి వందన వేసిన ఘనుడు అన్నారు. చంద్రబాబు అభివృద్ధి సంక్షేమం ఉపాధిలకు ప్రాధాన్యస్తూ రాష్ట్ర భవిష్యత్తు కోసం శ్రమిస్తున్నారు. గుడివాడ నియోజకవర్గ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ తల్లికి వందనం అందరికీ రావడంతో వైకాపా నేతల భవితకు తూట్లు పడ్డాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దింద్యాల రాంబాబు రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు వాసే, మురళి, నందివాడ మండలం అధ్యక్షులు సన్యాసిరావు, తెదేపా నాయకులు లింగం ప్రసాద్, జనసేన నాయకుడు సందు పవన్ తదితరులు పాల్గొన్నారు.

**గుత్తా చంటి ఆధ్వర్యంలో పాలాభిషేకం.. :** గుడివాడ నియోజకవర్గం బొమ్ములూరు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల్లో తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి కూటమి ప్రభుత్వం అండగా ఉండి ముందు ఉండి నిలబెట్టినటువంటి చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఆయన చంద్రబాబు నాయుడు చిత్రపటానికి అలాగే ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇలాగే ప్రభుత్వం అనుకున్న పథకాలు మరిన్ని పేద ప్రజలకు చేకూరాలని బొమ్ములూరు గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ తూర్పు కృష్ణా పి.సి. గుత్తా శివరామకృష్ణ (చంటి) గారు, టిడిపి నవీన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కొడాలి నాని అరెస్ట్ పై క్లారిటీ ఇచ్చిన పోలీసులు



**గుడివాడ,జూన్ 18 (వార్తాప్రభ) :** మాజీ మంత్రి కొడాలి నాని అరెస్ట్ నిరాధారమని ఏపీ పోలీసులు తెలిపారు. ఆయన్ను కోల్ కతా ఎయిర్ పోర్టు లో అరెస్ట్ చేసినట్లు వస్తున్న వార్తలు నిరాధారమైనవని వెల్లడించారు. ఆ ప్రచారంలో నిజం లేదని తెలిపారు. కొడాలి నాని అరెస్ట్ చేస్తే అధికారికంగా ప్రకటిస్తామని తెలిపారు. కొడాలి నానిపై రాష్ట్రంలో కేసు నమోదు అయిన నేపథ్యంలో ఆయన్ను కోల్‌కతా ఎయిర్ పోర్టులో అదుపులోకి తీసుకున్నట్లు ఈ ఉదయం నుంచి వార్తలు చక్కెర్లు కొడుతున్నాయి. దీంతో ఏపీ పోలీసులు స్పందించారు. కొడాలి నానిని అరెస్ట్ చేశామన్నది ప్రచారం మాత్రమేనని, నిజం కాదని వారు తెలిపారు. అయితే ఆయనపై పలుచోట్ల కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. దీంతో కొడాలిపై లుకౌట్ నోటీసులు సైతం జారీ చేశారు.

## మాంటిస్సోరి పాఠశాలలో యోగాంధ్ర కార్యక్రమం



**గుడివాడ,జూన్ 18 (వార్తాప్రభ) :** తిరుమల తిరుపతి దేవస్థానం మరియు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వారు చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమం ది 19.6.2025 గురువారం నాడు కృష్ణా జిల్లా గుడివాడ పట్టణంలో మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి గుడివాడ విశిష్ట ధర్మాచార్య కావూరి శ్రీధర్, కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లా కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తున్న సివికే ప్రసాద్, గుడివాడ వాస్తవ్యులు ప్రముఖ యోగ గురువు డా. కొడాలి సోమసుందర్ రావు మరియు పాఠశాల యాజమాన్యం మరియు సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు హాజరుకావాలని శ్రీధర్ కోరారు.

## సినీ పకీలో రెండు కేజీల గంజాయి పట్టివేత



**విస్సన్నపేట,జూన్ 18 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో రెడ్డిగూడెం రోడ్డులో పోలీస్ రెవెన్యూ శాఖలకు ఉన్న సమాచారం ప్రకారం సినీ పక్కిలో వల పన్ని రెండు కిలోలు గంజాయి నలుగురు మనుషులను అదుపులో తీసుకోవడం జరిగిందని మీడియా సమావేశం తెలియజేశారు. అతను సమాచారం కొరకు లోతుగా ఈ కేసు అధ్యయనం చేస్తున్నామన్నారు. సిఐ గిరిబాబు, మండల తాసిల్దార్ కే లక్ష్మి కుమారి, ఆర్ఐ సుజాత రెవెన్యూ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భార్యను చంపిన భర్తకు యావజ్జీవ కారాగార శిక్ష..

**గుడివాడ,జూన్ 18 (వార్తాప్రభ) :** కూచిపూడి పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 9/2021, యు/ఎస్ 302 ఐపిసి లో మొవ్వ మండలం, చినముత్తేవి గ్రామానికి చెందిన పెదముత్తేవి రిబ్కా భర్త అయిన పెదముత్తేవి సంసోను వేరే వారితో అక్రమ సంబంధం పెట్టుకుని ఆ సంభందానికి భార్య అడ్డు పడుతుందని ఎలాగైనా భార్యను అడ్డు తొలిగించుకోవాలనే దురుద్దేశ్యంతో గొంతు నులిమి చంపి దానిని ఆత్మహత్యగా చిత్రికరించినట్లుగా మృతురాలి అన్న అయిన తోడేటి నాగేంద్రబాబు ఇచ్చిన రిపోర్ట్ మేరకు అప్పటి చల్లపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు సమయంలో 12 మంది సాక్షులను విచారించి ముద్దాయి అయిన పెదముత్తేవి సంసోను అరెస్ట్ చేసి రిమాండుకు పంపి, దర్యాప్తు అనంతరం ఛార్జ్ షీట్ ఫైల్ చెయ్యగా, పబ్లిక్ ప్రోసిక్యూటర్ అయిన వరదరాజులు, ఎల్. వెంకటేశ్వ రరావు ప్రోసిక్యూషన్ తరుపున ట్రయిల్ సమయంలో సాక్షులు సరిఅయిన పద్ధతిలో సాక్ష్యం చెప్పించడంతో మచిలీపట్నం సెషన్స్ కోర్ట్ న్యాయమూర్తి శ్రీయుత జి. గోపి గారు ముద్దాయి అయిన పెదముత్తేవి సంసోనుకు యావజ్జీవ (లైఫ్) కఠిన కారాగార శిక్ష మరియు 2000 రూపాయలు జరిమానా విధించగా, ముద్దాయిని నెల్లూరు జైలుకు పంపడమైనిది. ఈ కేసులో కృష్ణ జిల్లా ఎస్పీ ఆదేశాలపై గుడివాడ సబ్-డివిజన్ డి.యస్.పి. వి.ధీరజ్ వినీల్ పర్యవేక్షణ లో, పామర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.సుభకర్ ఆధ్వర్యంలో కూచిపూడి ఎస్ఐ కె.ఎన్. విశ్వనాద్ మరియు కోర్ట్ కానిస్టేబుల్ పి. శేషు కుమార్ ఈ కేసు లో సాక్ష్యను సకాలంలో కోర్ట్‌లో హాజరు పరచి ముద్దాయికి శిక్ష పడడానికి కృషి చేసినారు.

## గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు చీరలు, పండ్లు పంపిణి..





**గుడివాడ,జూన్ 18 (వార్తాప్రభ) :** సోమవారం స్థానిక ఏలూరు రోడ్ లోని పీటర్ ఇంగ్లాండ్ షోరూంలో ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డివి. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియం జాయింట్ సెక్రెటరీ కె. రంగ ప్రసాద్ చేతుల మీదుగా షేక్ కాజా నాయబ్ రసూల్ అనే నారాయణ కాలేజీలో జూనియర్ ఇంటర్ చదువుతున్న విద్యార్థికి ఉచితముగా కాలేజ్ డ్రెస్‌ని ఇప్పించడం జరిగినది. ఈ కార్యక్రమంనకు ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వి. సత్యనారాయణ ట్రెజరర్ చలువది మోహన్ రావు జిల్లా సెక్రెటరీ చిన్నం గంగాధర్ ఎం. వీరశేఖర్ పామర్తి కేశవ ఘంటా చంద్రశేఖర్ డి.వి. శ్రీనివాసరావు లు హాజరై ఈ కార్యక్రమం దిగ్విజయం చేసినారు.

**కరుణాపీఠం వృద్ధాశ్రమంలో.. :** ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డి .వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో కరుణాపీఠం వృద్ధాశ్రమంలో రమాజ్యోతి పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు చీరలు, పండ్లు పంపిణీ కార్యక్రమం శ్రీమతి మహంకాళి రమా జ్యోతి చేతుల మీదుగా వితరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా వృద్ధ మాతలు రమా జ్యోతి కి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పామర్తి కేశవరావు, మహంకాళి వీర శేఖర్, చలువాది వెంకట మోహన్ రావు తదితర సభ్యులు హాజరయ్యారు.

## అట్టహాసంగా బోడే పుట్టినరోజు వేడుకలు





**కంకిపాడు,జూన్ 18 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు, పలు గ్రామాలలో పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడే ప్రసాద్ పుట్టినరోజు వేడుకలను టిడిపి నాయకులు,కార్యకర్తలు అట్టహాసంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కంకిపాడులోని మార్కెట్ యార్డ్ నందు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సూదిమల్ల రవీంద్ర ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా అవుటుపల్లి పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజ్ వైద్య బృందం సహకారంతో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నే ధనయ్య, ఎమ్మెల్యే తనయుడు బోడె వెంకటరామ్ పాల్గొని కేక్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 150 మంది పేషెంట్లకు వివిధ రకాల వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కళ్యాణి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోగినేని రమణ,మాజీ ఎంపీపీ దేవినేని రాజా, మాజీ జడ్పిటిసి సభ్యులు గొంది శివరామకృష్ణ, టిడిపి నాయకులు, కూటమి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రమైన కంకిపాడులో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా బొప్పిడి శివరామకృష్ణ, జరుగు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడు బోడె వెంకటరామ్, కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని బోడే వెంకటరామ్, బొప్పిడి శివరామకృష్ణ, జరుగు శ్రీను, మాజీ ఎంపీపీ దేవినేని రాజా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, యలమంచిలి కిషోర్ బాబు, టిడిపి నాయకులు కొండవీటి శివయ్య, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తారకరామా వాకర్స్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణి..



**గుడివాడ,జూన్ 18 (వార్తాప్రభ) :** తారకరామా వాకర్స్ క్లబ్ గుడివాడ అధ్యక్షులు మెరుగుమాల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 11 గంటలకు బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ నందు చల్లని మజ్జిగ బాటసారులకు యురాయప్ప వితరణతో పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంనకు చేసిన బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయి ఏఈ బాలసుబ్రమణ్యం, జెఈ సుప్రజ, కనకదుర్గా, శేష కుమార్, కే గణేష్, జి నాగమల్లేశ్వరరావు, ఎన్ రమేష్ బాబు, ఎంఎస్ ఆలీ, సిహెచ్ సత్యనారాయణ, ఉమామహేశ్వర్, తమ్మా రావు, ప్రసాద్, ఖాదర్ వల్లి, శ్రీను, వెంకటేశ్వరరావు, తారకరామా ఫౌండర్స్ దండమూడి సీతారామ స్వామి, సిహెచ్ గంగాధర్ రావు, కొల్లిపర సాయి, యార్లగడ్డ సుధారాణి, వీరమాచినేని శైలజ, పాలకొల్లు కేశవరావ గోరిపత్తి రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నట్లు కార్యదర్శి బి రాధాకృష్ణ తెలియజేసారు.

## టిడిపి పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం



**కంకిపాడు,జూన్ 18 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడులో పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడె ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, ఎమ్మెల్యే తనయుడు వెంకటరామ్, మాజీ ఎంపీపీ దేవినేని రాజా రిబ్బన్ కటింగ్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం తుమ్మలపల్లి హరికృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టూరి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొండ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, బోడే వెంకటరామ్ కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంకిపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని పెట్టుకోవడానికి కార్యాలయాన్ని ఇచ్చిన తుమ్మలపల్లి హరికృష్ణకు అభినందనలు తెలియజేస్తూ. గ్రామం మరియు మండలంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కళ్యాణి , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోగినేని రమణ,మండల పార్టీ అధ్యక్షులు సూదిమెళ్ళ రవీంద్ర, టిడిపి సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్ బాబు, టిడిపి నాయకులు పులి శ్రీనివాసరావు, ఏనుగు జయ, కొప్పరాజు సురేష్, శ్యామ్, ఏ. రామారావు, నాంచారయ్య, రాజా, విక్రమ్, బొర్ర వెంకట్, గుమ్మడి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పంట ఉత్పత్తుల్ని వాణిజ్య కోణంలోనే చూడాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆ పంటకు మార్కెట్టులో ఎలాంటి డిమాండ్ ఉందనే సమాచారం రైతులకు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మామిడికి ఒక్కో కిలోకు రూ.4 చొప్పున అదనంగా మద్దతు ధర ఇస్తున్నామని.. ప్రాసెసింగ్ యూనిట్లు రూ.8కి తగ్గకుండా కొనుగోలు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. రైతులకు నష్టం రాకుండా ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ఈ ఏడాదిలో కోకో 12 వేల మెట్రిక్ టన్నుల మేర ఉత్పత్తి వచ్చిందని అధికారులు సీఎంకు వివరించారు. ఇప్పటికే 10 వేల మెట్రిక్ టన్నుల మేర విక్రయం కూడా జరిగినట్టు తెలిపారు. ప్రతీ రోజూ 80 నుంచి 100 మెట్రిక్ టన్నుల మేర కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. జూలై మొదటి వారానికి మిగిలిన ఉత్పత్తిని కూడా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పండ్లకు సంబంధించిన ప్రాసెసింగ్ యూనిట్లను మరిన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అంతర్జాతీయ మార్కెట్ కు అవసరమైనట్టుగా ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలను అమలు చేయాల్సిందిగా సీఎం సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ, ఉద్యాన శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లలో అవగాహన కల్పించండి.. వేధింపులు వద్దు

(మొదటి పేజీ తరువాయి)



వ్యవస్థను పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. నూతన మద్య విధానం అమలు అనంతరం రాష్ట్రానికి రూ.2,432 కోట్ల మేర ఆదాయం పెరగనున్నట్టు సీఎంకు అధికారులు వివరించారు. గనుల శాఖలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపగ్రహ సమాచారాన్ని అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఖనిజాలు, ఇసుక తవ్వకాలకు సంబంధించి ఖచ్చితమైన డేటాను సేకరించడంతో పాటు ఆదాయం ఆర్జించేందుకు సాంకేతికతను వినియోగించుకోవాలని సీఎం సూచించారు. తద్వారా 30 నుంచి 40 శాతం మేర అదనంగా ఆదాయాలు పెంచుకోవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మరోవైపు రాష్ట్రంలో అటవీశాఖ ఆధీనంలో ఉన్న ఎర్ర చందనం విక్రయానికి సంబంధించి అంతర్జాతీయంగా ఉన్న ధరల్ని బేరీజు వేయాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

**పనితీరు, ప్రతిభ ఆధారంగానే పోస్టింగులు..** ఆదాయార్జనలో కీలకమైన శాఖలు, విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచే అధికారులను నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సరైన వ్యక్తులు సరైన చోట్ల ఉంటేనే మెరుగైన ఫలితాలను సాధించగలుగుతామని ఆయన అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను సాధించగలిగిన వారు సరైన స్థానాల్లో ఉండాలని స్పష్టం చేశారు. దీనిపై కసరత్తు చేయాల్సిందిగా సీఎం ఆదేశించారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖకు సంబంధించిన సేవలు మరింత యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే ఆదాయార్జనకు కొత్త మార్గాలను అన్వేషించాలని సీఎం స్పష్టం చేశారు.

## యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజి



**అవనిగడ్డ,జూన్ 18 (వార్తాప్రభ) :** వ్యవసాయ పనులు ప్రారంభమైన నేపధ్యంలో డ్రైనేజీ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ 216 జాతీయరహదారి వెంబడి ప్రయాణిస్తూ మచిలీపట్నంలోని సత్య కన్వెన్షన్ వద్ద శివగంగ, ఘంటసాల మండలంలోని ఐనంపూడి ప్రధాన డ్రెయిన్, అదేవిధంగా చల్లపల్లి మండలంలోని గుండేరు ప్రధాన డ్రైనేజీలను పరిశీలించారు. అధిక వర్షాలు కురిసినపుడు ముంపుతో రైతులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ముందుగానే మురుగు కాలువల్లోని గుర్రపుడెక్క, తూడు, కిక్కిస వంటి కలుపును తక్షణం తొలగించాలని అధికారులకు సూచించారు. ముందుగా ప్రాధాన్యత కలిగిన సాగునీటి మురుగు కాలువలకు పనులను పూర్తి చేయాలని, తర్వాత మిగిలిన డ్రెయిన్ల పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పులిగడ్డ అక్విడెక్ట్ వద్దకు చేరుకుని అక్కడ జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. అక్విడెక్ట్ కు రెయిలింగ్, ఫ్లోరింగ్ తదితర పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇరిగేషన్ ఎస్ఈ మోహన్ రావు, కేసి డివిజన్ ఈఈ రవి కిరణ్, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# 'ప్రైవేట్ స్కూల్స్' దోపిడీ..

● ప్రైవేట్,కార్పొరేట్ స్కూల్స్ లో పుస్తకాల పేరుతో నిలువు దోపిడీ... ● స్కూల్లోనే పుస్తకాలు కొనాలని పేరెంట్స్ పై ఒత్తిడి
● నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల్లో బుక్స్ స్టాల్స్ ఏర్పాటు ● ప్రభుత్వానికి జి ఎస్ టి ఎగనామం
● ఎల్ కె జి విద్యార్థి బుక్స్ ధర రూ.9 వేలు ● పట్టించుకోని ఉన్నత విద్యాశాఖ అధికారులు

ఉమ్మడి కృష్ణా(ఎన్టీఆర్)జిల్లాల్లోని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలను అతిక్రమిస్తున్నాయి. ఏకంగా స్కూళ్లల్లోనే బుక్స్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. స్కూల్లోనే కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారు.పాఠ్య పుస్తకాలతో పాటు నోట్ బుక్స్, యూనిఫాం, టై, బెల్టులు,షూ తమ వద్దనే కొనాలంటున్నారు.ప్రైవేట్ స్కూల్స్ లో బుక్ స్టాల్స్ బయట దుకాణాలను తలపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా విద్యా శాఖ ఉన్నతాధికారు లకు చీమ కుట్టినట్టైనా లేదు.....




**మైలవరం,జూన్ 18 (వార్తాప్రభ) :** ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు విద్యను వ్యాపారంగా మార్చారు.విద్యా అనే వ్యాపార ముసుగులో విద్యార్థుల తల్లిదండ్రులు కొట్టుమిట్టులాడుతున్నారు.అక్షరాలు నేర్వని నర్సరీ పిల్లలకు కూడా వేలకు వేలు కట్టించుకొని పుస్తకాలు అంటగడుతున్నారు.ఇంత జరుగుతు న్నా ఉన్నత విద్యాశాఖ అధికారులు,సంబంధిత ప్రజాప్రతినిధులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కు సైతం తల్లి వడి పథకం వర్తింప చేస్తున్నప్పటికీ పూర్తి స్థాయి వసతులున్న పాఠశాలలను వేళ్లమీదే లెక్కపెట్టవచ్చు.సరైన మౌలిక వసతులు లేక, విద్యార్థులకు సరిపడా ఆటస్థలాలు లేక, తరగతి గదుల కొరత వంటి సమస్యలు ఉన్నప్పటికీ, విద్యాశాఖ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడటంలేదు. ఇలా అరకొర వసతులతో పాఠశాల లు నిర్వహిస్తున్న యాజమాన్యాలు ఫీజుల వసూళ్లలో మాత్రం తగ్గేదేలే అంటున్నారు.ఇది చాలదన్నట్లు పుస్తకాల పేరుతో తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారు.నిబంధనల ప్రకారం ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లోని పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలి. దీనికి సంబంధించి వారి విద్యార్థుల సంఖ్యను బట్టి ఎంఈవో కార్యాలయం ద్వారా వీరు పాఠ్యపుస్తకాలు తెప్పించుకోవాలి.నోటు పుస్తకాలు విద్యార్థుల అవసరాన్ని బట్టి తల్లిదండ్రులు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అయితే ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తమకు సంబందించిన పాఠ్యపుస్తకాలకు, నోటు పుస్తకాలకు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలకు వేలు నగదు వసూలు చేస్తున్నాయి.

**మోత మోగుతున్న పుస్తకాల ధరలు:** ప్రభుత్వ ధరల ప్రకారం ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాల ధరలు రూ.350 నుంచి రూ. 650 వం-కు ఉన్నాయి. వీటికి తోడు అదనంగా నోటు పుస్తకాలు కొనుగోలు చేయాల్సి ఉంది. 8,9,10 తరగతులకు నోటు పుస్తకాల ఖర్చు కాస్త ఎక్కువగా ఉన్నా గరిష్టంగా రూ.1500 లకు మించి ఉండదు.అన్ని కలిపి పుస్తకాల ఖర్చు రూ.2 వేలకు మించి ఉండదు. అయితే ప్రైవేటు పాఠశాలలు ఇష్టానుసారంగా పుస్తకాల ధరల మోత







మోగిస్తున్నాయి.నర్సరీ, ఎల్ కె జి తరగతులకే రూ. 6 నుంచి రూ.9 వేలు వసూలు చేస్తుండగా, 8,9,10 తరగతులకు రూ.8 వేల నుంచి రూ.12 వేల వరకు వసూలు చేస్తున్నా రు. కొన్ని స్కూల్స్ లో టెక్నో, ఐఐటీ బుక్స్ అంటూ ఇంకా ఎక్కువే వసూలు చేస్తున్నారు.బుక్స్ కి ఇంత పెద్ద మొత్తంలో వసూలు చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతు న్నారు.కూలీ నాలి చేసైనా తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలన్న తపన తల్లిదండ్రులలో ఉన్నప్పటికీ వారికి పాఠశాలల్లో పుస్తకాలు కొనుగోలు పెనుభారంగా మారింది. ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో ఉన్నారు. విద్యార్థులకు అవసరం లేని స్టడీ మెటీరియల్, నోట్ పుస్తకాలను విక్రయిస్తుండటం వల్ల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడుతోంది.టెక్నో, ఐఐటి స్టడీ మెటీరియల్ అంటూ విద్యార్థులకు అంటగడుతున్నారు.పాఠ్య పుస్తకాల్లోని పాఠ్యాంశాలను ఉపాధ్యాయులచే చెప్పించి నోట్స్ రాయించాల్సిన యాజమాన్యాలు స్టడీ మెటీరియల్ అంటూ వేలకు వేలు వసూలు చేస్తున్నారు.

**ప్రభుత్వానికి జి ఎస్ టి ఎగవేత:** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ యాజమాన్యాలు బుక్స్ స్టాల్స్ పెట్టి వ్యాపారం చేస్తున్నారు. ప్రభుత్వానికి జి ఎస్ టి చెల్లించకుండా వ్యాపారం చేస్తుంటే సంబంధిత శాఖ అధికారులు ఏం చేస్తున్నారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం, మైలవరం, జి.కొండూరు, రెడ్డి గూడెం, విజయవాడ రూరల్ మండలాల్లోని ప్రైవేట్, కార్పొరేట్, టెక్నో స్కూల్స్ యాజమాన్యం పుస్తకాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని చెఱకు గడలను పిండినట్టు పిండుతున్నారు.

**తనిఖీలు నిల్:** ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ యాజమాన్యాలు బుక్స్ స్టాల్స్ పెట్టి వ్యాపారం చేస్తున్నారని తెలిసినా విద్యాశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు.పాఠశాలలు పునః ప్రారంభించి వారం రోజులు గడిచినా ఏ ఒక్క పాఠశాలను తనిఖీ చేసిన దాఖలాలు లేవు. దీనికి కారణం ఆయా పాఠశాలల నుంచి ముడుపులు అందుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత జిల్లా విద్యా శాఖ అధికారులు స్పందించి ప్రైవేట్, కార్పొరేట్, టెక్నో పాఠశాలల్లో పుస్తకాల పేరుతో చేపడుతున్న వసూళ్ల దందాను అరికట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



# ఉపాధ్యాయ వేతనాల చెల్లింపులలో జాప్యతను నివారించాలి...

- రాష్ట్ర అధ్యక్షులు డెమొక్రటిక్ పి.ఆర్ టి.యు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను



**విజయవాడ,జూన్ 18 (వార్తాప్రభ) :** ప్రతి సంవత్సరం ఉపాధ్యాయుల బదిలీలు హేతుబద్ధీకరణ వల్ల పాఠశాలల పునర్విభజన జరగడం వల్ల కొత్త పోస్టుల లోని కి బదిలీ అయిన ఉపాధ్యాయుల వేతనాలు చెల్లింపులు ఆలస్యంగా జరిగేవని ఈ సంవత్సరం వేతనాలు చెల్లింపుల లో జాప్యత జరగకుండా ముందస్తు గానే ఖజానా శాఖ అధికారులకు తగిన సమాచారాన్ని అందజేసి సకాలంలో వేతనాల చెల్లింపు కు విద్యాశాఖ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి శ్రీను ప్రభుత్వాన్ని ఒక ప్రకటన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాద్యాయుల రిలీవర్ తో సంబంధం లేకుండా బదిలీ ఉత్తర్వులు జారీ చేయాలని హై స్కూల్ లలో మరియు ప్లస్ టూ హై స్కూల్ లలో సబ్జెక్టు టీచర్ల కొరతను లేకుండా తాత్కాలిక ప్రాతిపదిపై భర్తీ చేయాలని బాషా పండితుల కు వెబ్ కౌన్సిల్ లో జరిగిన అసంబద్ధం లను సరి చేయాల ని మినిమం టైమ్ స్కేల్ ఉపాధ్యాయుల కు దగ్గర స్థానాల్లో పోస్టులు కేటాయించాలని, ప్రభుత్వం ఈ అంశాలపై దృష్టి సారించాలని ఆయన కోరారు.

# యోగా సాధన ఆర్థిక పురోగతికీ మార్గం

● ప్రజల ఆరోగ్యం బాగుంటే పొదుపు పెరుగుతుంది ● బ్యాంకర్లు యోగ సాధనను విస్తృతంగా ప్రచారం చేయాలి ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ








**విజయవాడ, జూన్ 18 (వార్తాప్రభ) :** యోగాసనాల సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని.. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యం బాగుంటే అది ఆర్థిక పురోగతికీ విలువైన మార్గమవుతు ందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. విజయవాడ బీఆర్టీఎస్ యోగా స్ట్రీట్లో జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ వివిధ బ్యాంకుల అధికారులు, సిబ్బంది, వాసవి ఇంటర్నేషనల్ క్లబ్స్ సభ్యులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం బాగుంటే వైద్య ఖర్చుల రూపంలో చేసే వ్యయం తగ్గటం వల్ల వారిలో డబ్బులు పొదుపు చేసే సంస్కృతి పెరుగుతుందని.. అది వ్యక్తి శ్రేయస్సుకు, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇదే వేదికపై కొన్ని రోజుల కిందట వైద్యులు కూడా యోగా సాధన చేశారని.. వారి ప్రసంగాల్లో సైతం యోగాసనాలు ఆచరించడం ద్వారా అద్భుతమైన ఆరోగ్యం ప్రజలకు లభిస్తుందని తెలిపారన్నారు. యోగ సాధన విశిష్టతపై బ్యాంకర్లు తమ ఖాతాదారులకు, ఉద్యోగులకు, సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. జీవితంలో ఏం సాధించాలన్నా ఆరోగ్యంగా ఉండటం ముఖ్యమని.. ప్రతిఒక్కరూ తమ రోజువారి జీవితంలో యోగ సాధనకు కొంత సమయం కేటాయించాలన్నారు. యూబీఐ రీజనల్ హెడ్ ఎంవీ తిలక్ మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగసమైనందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. కలెక్టర్‌గారి సూచన మేరకు బ్యాంకు శాఖలను సందర్శించే ప్రతి ఖాతాదారునికి యోగాసనాల విశిష్టతను తెలియజేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆరోగ్యంగా జీవించడం కంటే మించిన సంపద లేదన్న విషయాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకున్న రోజున యోగా సాధన ప్రతిఒక్కరి జీవితంలో ఒక భాగంగా మారుతుందన్నారు. ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ పూర్వపు అధ్యక్షులు వేముల హజరత్తయ్య గుప్తా మాట్లాడుతూ భారతదేశ సాంస్కృతిక, వారసత్వ సంపద అయిన యోగా సాధనను ప్రపంచానికి చేరువచేయడంలో గౌరవ ప్రధాని విజయవంతమయ్యారని.. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా కలెక్టర్ గారి నేతృత్వంలో ఎన్టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. భారతదేశ జీవన విధానంలో ఒకనాడు యోగాసనాలు చాలా ప్రాముఖ్యత కలిగి ఉండేవన్నారు. భారతీయ సమాజంలో తిరిగి అటువంటి సంస్కృతి నెలకొల్పేందుకు ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎల్బీసీ సీఎం గౌతమ్ లక్ష్మీనారాయణ, ఎల్డీఎం కె.ప్రియాంక, ఎస్బీఐ ఆర్ఎం శ్రీనివాస్, ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ రాజేష్, ఏపీజీబీ ఆర్ఎం ప్రసాద్, కేడీసీసీ జీఎం రంగబాబు, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ఆగిరిపల్లి విద్యార్థులు..



**ఆగిరిపల్లి,జూన్ 18 (వార్తాప్రభ) :** హెచ్ సి ఎల్ సంస్థవారు ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో గన్నవరం ఎన్టీఆర్ యూనివర్సిటీలో బాలుర అండర్-15.... 55 కేజీల విభాగంలో నిర్వహించిన ఉమ్మడి కృష్ణజిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానం సాధించి... బెంగళూరులో 28, 29 తారీకులలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ముగ్గురు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత విలేకరుల సమావేశం లో తెలియజేశారు. ఎంపికైన పదవ తరగతి విద్యార్థులు ప్రహర్ష , రోహిత్, అభిలాష్ లను పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి గారు పాఠశాల సిబ్బంది గ్రామస్తులు ప్రముఖులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు శివనాగేంద్ర మరియు సుగుణరావును అభినందించారు. ఎంపికైన క్రీడాకారులు 27వ తారీకున బెంగళూరు బయలుదేరి రాష్ట్రస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు.

# రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం:ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్,జూన్ 18 (వార్తాప్రభ) :** రైతులు ఎకరం కూడా ఇబ్బందు లేకుండా సాగు చేసుకునేందుకు వీలుగా కాలువలలోని పూడికలు తీయడం జరుగుతొందనీ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తెలిపారు. కాకినాడ రూరల్ మండలం పెనుమర్తి గ్రామంలో కాలువల పూడికతీతను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రైతుల పంట పొలాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రభుత్వము,ప్రైవేటు వారి సహకారంతో కాకినాడ రూరల్ మండలం,కరప మండలంలో కాలువల పూడిక తీత పనులను వేగవంతంగా చేస్తున్నామని తెలిపారు. రైతులు ఎకరానికి ఎక్కువ బస్తాల పండే విధంగా కూటమి ప్రభుత్వం అన్ని విధాల రైతులకు సహాయ సహకారాలు అందిస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, రైతులు, వీఆర్వో శివరామకృష్ణ,ఎస్సై మూర్తి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తి కుటుంబాన్ని జగన్ పరామర్శించడం సిగ్గుచేటు...

● రాష్ట్రములో అలజడలు సృష్టించేందుకు జగన్ పరామర్శల కుట్ర... ● ప్రధాని పర్యటనలో శాంతి భద్రతలకు భంగం కలిగించేందుకే జగన్ కుట్ర.... ● బెట్టింగ్ చావులకు రాజకీయ ముద్ర.... ● జగన్ పర్యటనలో ఇద్దరు మృతి...
● దళితులంటే జగన్కు ఎందుకు అంత కోపం... ● టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్....

**అమరావతి,జూన్ 18 (వార్తాప్రభ) :** జగన్ స్వార్థ రాజకీయానికి రెండు నిండు ప్రాణాలు బలి కొన్నాడని ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో అలజడలు సృష్టించేందుకు జగన్ రెడ్డి కుట్ర ఆలోచనతో రాష్ట్రంలో రాజకీయ పర్యటనలు చేస్తున్నాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తీవ్రంగా విమర్శించారు అమరావతిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏడాది క్రితం చనిపోయిన నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని జగన్ ఇప్పుడు పరామర్శించడం ఏంటని రాష్ట్రము నల్లజర్ల సృష్టించేందుకు జగను పరామర్శిలా కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు నాగమల్లేశ్వరరావు బెట్టింగుల్లో లక్షలాది నష్టపోయినట్టు సామెతలు చెబుతున్నారని దానికి కారణం జగన్ అన్నని ఆయన అన్నారు రాష్ట్రంలో అలగడను సృష్టించి తమ కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని జగన్ ఒక పథకం ప్రకారం కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు జగన్కు ప్రజాసంపై ఎలాంటి గౌరవం లేదన్నారు శవ రాజకీయాల పిచ్చితో జగన్ ఇద్దరు ప్రాణాలను బలిగొన్నాడని జగన్ కాలువాయి వాహనం ఢీకొని మృతుడు యంగ్లాయపాలెం కి చెందిన శివ లింగయ్య అనే దళిత వృద్ధుడు మృతి చెందగా సత్తనపల్లిలో సొమ్మసిల్లి పడిపోయి మరొక కార్యకర్త మృతి చెందాడని ఆయన ఆరోపించారు జగన్ స్వార్థ రాజకీయానికి రెండు నిండు ప్రాణాలు బలే అని నాగమల్లేశ్వరరావు లాంటి వాళ్ళు జగన్ మాటలు నమ్మి మోసపోయారని చనిపోయిన ఏడాది తర్వాత రాజకీయ పరామర్శలు ఏంటని ఆయన ప్రశ్నించారు జగన్ పార్టీ సిద్ధాంతాలు ఏంటో ఆయన చేస్తున్న పర్యటనలు ఏంటో రాష్ట్ర ప్రజలు కి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు క్రిమినల్స్ కు మద్దతుగా రోడ్డెక్కి ఏకైక నాయకుడిగా మిగిలిపోయిన జగన్ సమాజానికి నష్టం చేసే వారికి వైసిపి ప్రోత్సహిస్తుందని ఆయన విమర్శించారు ప్రజలు చూపుతారని ఆలోచన కూడా లేకుండా క్రిమినల్స్ తో రాజకీయం చేయాలనే క్రిమినల్ ఐడియాలజీని ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు చనిపోయిన ఏడాది తర్వాత పరామర్శలు ఏంటని చావు ఇంటికి సంబరాలు మధ్య పర్యటన ఏంటి అని ఆయన ప్రశ్నించారు జగన్మోహన్ రెడ్డి కాన్వాయ్ ఢీకొని గాయపడిన దళిత యువకుడు శివ సింగయ్య ను




కనీసం పట్టించుకోకుండా రోడ్డు పక్కకు లాగేసి పడేసి అప్పులు చేసి బెట్టింగ్ నడిపిన వ్యక్తి విగ్రహాలకు హడావుడిగా జగన్ వెళ్ళటం ఏంటని ఆయన ప్రశ్నించారు జగన్ రెడ్డి వలన దళిత వృద్ధుడు చనిపోయాడని ఒక దళితుడికి ఇచ్చే గౌరవం ఇదేనా అని ఆయన ప్రశ్నించారు పోలీసుల సూచనలు పాటించకపోవడం వలన ఒక దళిత వృద్ధుడు చనిపోయాడని ఆయన ఆరోపించారు ఇది ముమ్మాటికి జగన్ చేసిన హత్య అని ఆయన అన్నారు బెట్టింగ్ లో ఆత్మ చేసుకున్న వారిని పరామర్శించడానికి వచ్చావా? పోలీసులు పర్మిషన్ లేదు. పర్మిషన్ లేకపోయినా వచ్చావా? నీ కాన్వాయ్ వల్ల ఒకరు చనిపోయారు మళ్లీ పరామర్శానికి వస్తావ్ ? మళ్లీ ఎవరు ఒకరు చనిపోతారు... ఎందుకు ప్రజలు అంటే అంత కోపం జగన్మోహన్ రెడ్డి అని ఆయన ప్రశ్నించారు మొన్న పొదిలిలో వైసీపీ సైకో బ్యాచ్ మహిళల మీద పోలీసుల మీద విచక్షణ రహితంగా దాడులు చేస్తున్న జగన్మోహన్ రెడ్డి నిలువ రించలేదని తర్వాత కనీసం కూడా ఖండించలేదని ఆయన విమర్శించారు గొడవలు సృష్టించటం రాష్ట్రంలో శాంతి పద్ధతులు లేవు అని చెప్పటమే జగన్ కుట్ర అని ఆయన ప్రశ్నించారు ఇలా రాజకీయం చేసే జగన్కు రౌడీ షీటర్లకు గుండాలు అవసరం ఉందని ఆయన విమర్శించారు అందుకే జగన్ రౌడీ షీటర్లకు మద్దతు పలుకుతున్నాడని గంజాయి బ్యాచ్ని పరామర్శిస్తున్నాడని రౌడీలను వెంటబెట్టుకుని ర్యాలీలు చేస్తున్నాడని ప్రజల ప్రజలు పోలీసులపై దాడులు చేస్తున్నాడని ఆయన విమర్శించారు మనిషి చనిపోయిన ఏడాది తర్వాత నానాయి హంగామా చేస్తూ సత్తెనపల్లికి ఓదార్పు యాత్ర చేయటమేటని ఆయన ప్రశ్నించారు రాష్ట్ర ప్రజల ప్రాణాలు తీసిన కల్తీ మద్యం కేసు నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి ఇలా బెట్టింగ్ గంజాయి కేసుల్లో ఉన్నవారిని పరామర్శిస్తూ రాష్ట్రములో అలజడి అల్లర్లు సృష్టిస్తున్నారని ఆయన విమర్శించారు శాంతి భద్రతను విఘాతం కలిగించటము రాష్ట్ర బ్రాండ్ దెబ్బతీయటమే జగన్ లక్ష్యమని ఆయన విమర్శించారు పొగాకు రైతుల పరామర్శ పేరుతో పొదినికి వైసీపీ రౌడీ మొకలను తీసుకొచ్చి శాంతియుతంగా నిరసన చేస్తున్న మహిళలపై చెప్పులు రాళ్లు బీర్లు బాటిల్తో జగన్ రెడ్డి దాడి చేయించాడని ఆయన విమర్శించారు తెనాలిలో గంజాయి బ్యాచ్ రౌడీ షీటర్లు కుటుంబాలను పరామర్శించి రౌడీ షీటర్లకు నిసిగ్గుగా జగన్ రెడ్డి మద్దతు ఇచ్చారని వాళ్ళ మంచివాళ్ళు అంటూ కితాబు ఇచ్చి జగన్ గంజాయి బ్యాచ్ ను జగన్ ప్రోత్సహించాడుని పాతర్లరమేష్ విమర్శించారు అనంతపురం జిల్లా రాప్తాడు పర్యటనలో హెలికాప్టర్ పేరుతో డ్రామాకు తెర లేపాడని పథకం ప్రకారము వైసిపి మూలికలతో హెలికాప్టర్ పై దాడి చేయించుకుని పోలీసుల వైఫల్యం అంటూ తప్పుడు ప్రచారం జగన్ చేశాడని ఆయన ఆరోపించారు రాష్ట్రంలో తల్లికి వందనం పథకంలో అమలులో రికార్డు సృష్టించిన కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని చంద్రబాబు లోకేష్ లను ప్రజలు కొనియాడుతున్నారని అది చూసి ఓర్వలేక జగన్ ఇలాంటి కుట్రలు చేస్తున్నారని జగన్ స్వార్థ రాజకీయాల కోసం శవరాజకీయాల పిచ్చితో ఇలాంటి యాత్రలు చేస్తున్నారని ఆయన విమర్శించారు ప్రధాని పర్యటనలో శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు జగన్ కుట్రకు తీశారని ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచి పేరు వస్తుందని ఆలోచనలతో శాంతి పద్ధతులకు విఘాతం కలిగించేందుకు జగన్ కుట్ర చేస్తున్నారని పాతర్లరమేష్ ఆరోపించారు

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188